RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 295 పేజీలు - 08 శనివారం 19 సెప్టెంబర్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

# సిద్ధిపేటలో ఆక్రమించుకున్న భూముల్లో పేదలకు ఇళ్లు నిర్మిస్తాం

- నూనూగు మీసాల కెటిఆర్ కొడుకుకి 40 ఎకరాల భూమి ఎలా వచ్చింది.
- అసైన్డ్ భూముల పట్టాదారులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బంది పెట్టం
- కేసీఆర్ ఫామ్‌హౌస్ పరిసర భూములపై సర్వే అనంతరం వాస్తవాలు వెల్లడిస్తాం
- మీడియా చిట్‌చాట్‌లో మంత్రి పొంగులేటి



**తొలి అక్షరం/హైదరాబాద్ సెప్టెంబర్ 18:**రాష్ట్రంలో భూములపై నెలకొన్న వివాదాలను శాశ్వతంగా పరిష్కరించాలంటే రికార్డులు, భౌతిక పరిస్థితి రెండింటినీ సమన్వయం చేయాల్సి ఉంటుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రికార్డులో ఉన్న భూమి ఎంత? డాక్యుమెంట్లలో ఎంత? భౌతికంగా ఎవరి పొజిషన్‌లో ఎంత ఉంది? ప్రభుత్వ భూమి ఎంత? అసైన్డ్ భూమి ఎంత? అన్నది సమగ్ర సర్వే ద్వారా తేలుస్తాం. వాస్తవాలు బయటకు వచ్చిన తర్వాత చట్టం ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. శుక్రవారం అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మిగతా2లో...

## ప్రైవేట్ వర్సిటీలను లాభార్జన కోసం
# నిర్వహించకూడదు

- ఆడిట్ ఖాతాలను సమర్పించాలని సుప్రీం కోర్టు ఆదేశం



**తొలి అక్షరం/న్యూఢిల్లీ సెప్టెంబర్ 18:** ప్రైవేట్ యూనివర్సిటీలను లాభం కోసం నిర్వహించ కూడదని సుప్రీం కోర్టు గురువారం తెలిపింది. ప్రజల విద్యా లక్ష్యాలను పూర్తి చేసే ఉద్దేశం వాటికి ఉండాలని పేర్కొంది. కేవలం లాభాలు సంపాదించుకొనే వ్యాపారం లా విద్యను చూసే సంస్థలను అనుమతించొద్దని ప్రభుత్వాలను కోరింది. అన్ని విశ్వవిద్యాలయాల ఆడిట్ చేసిన ఖాతాలను ఆరు వారాల్లోగా తమకు సమర్పిం చాలని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ను ఆదేశించింది. ఆ ఖాతా ల్లో మిగులు ఆదా యం, వ్యయం, వసూలు చేసిన రుసుముల వివరాలు ఉండాలని స్పష్టం చేసింది. అమిటీ యూనివర్సిటీ కాలేజీ రికార్డుల్లో తన పేరు మార్చుకోవాలని ప్రయత్నించిన ఓ విద్యార్థిని తనను యాజ మాన్యం వేధించిందని దాఖలు చేసిన కేసులో కోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.

# వాళ్లలాగా నేను కబ్జాలు పెట్టలేదు: హరీష్ రావు



**తొలి అక్షరం/హైదరాబాద్ సెప్టెంబర్ 18:**అన్ని ఎన్నికల అఫిడవిట్లలో తన భూములు, ఆస్తుల వివరాలు సుస్పష్టంగా చెప్పానని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు తెలిపారు. సర్వే నెంబర్లతో సహా భూముల వివరాలు ఇచ్చానని, కాంగ్రెస్ వాళ్లు సిద్దిపేటకు వస్తున్నారని, తన భూములు చూసి పోతారని, వందల మంది పోలీసులు, బుల్లెట్ ప్రూఫ్ బండ్లు. రోప్ పార్టీలు ఎందుకు, డ్రోన్లు పెట్టీ ఫోటోలు తీయడం ఎందుకు అని ప్రశ్నించారు. సిద్దిపేటలో బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. తాను ఇక్కడే ఉన్న తనకు చెబితే అన్ని ఏర్పాటు చేస్తానని, మంచిగా కడుపు నిండ అన్నం తినిపించి దగ్గరుండి కంటి నిండా తోట అన్నీ చూపిస్తానన్నారు. కాకుంటే ఉన్నది ఉన్నట్లు చెప్పండని, అబద్ధాలు చెప్పకండని తన జీవితం తెరిచిన పుస్తకం అని తెలియజేశారు. రామంచలలో 13 ఎకరాలు ఉంటే లేని పోనీవి చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను దాచింది ఏముంది కాంగ్రెసోళ్లు కొత్తగా బయట పెట్టేది ఏముందని అడిగారు. కాంగ్రెస్ నాయ కులు లాగా తాను కబ్జాలు పెట్టలేదని, ప్రజల మిగతా2లో...

## తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు
# నిరవధిక వాయిదా..

**తొలి అక్షరం/హైదరాబాద్ సెప్టెంబర్ 18:** ఎనిమిది రోజుల పాటు వాడీవేడిగా సాగిన తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. మొత్తం 51 గంటల 52 నిమిషాల పాటు కొనసాగిన సభలో ప్రశ్నలు, చర్చలు, సభ్యుల ప్రసంగాలు, మిగతా2లో...





# సమన్వయంతో పని చేయాలి

ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణపై సమీక్షలో సీఎస్ సంజయ్ జాజు

**తొలి అక్షరం/హైదరాబాద్ సెప్టెంబర్ 18:**ఈ ఏడాది డిసెంబర్ 11 నుంచి 22 వరకు హైదరాబాద్ సహా హన్మకొండ, నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్, ఖమ్మం వేదికగా జరుగనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌ను (అండర్-18) సమన్వయంతో మిగతా2లో...

# రైతులు, మిల్లర్ల ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి ఉత్తమ్



**తొలి అక్షరం/హైదరాబాద్ సెప్టెంబర్ 18:** తెలంగాణలో రైస్ మిల్లర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కీలకంగా ముందడుగు వేసింది. అసెంబ్లీ ప్రాంగణంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన మిల్లర్ల ప్రతినిధులతో మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. సానుకూల వాతావరణంలో జరిగిన చర్చల్లో మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, పెనాల్టీలు, టెండర్ ధరలు, స్టాక్ వ్యత్యాసాలు, పెండింగ్ సరఫరాలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. మిల్లర్లను ప్రభుత్వం ప్రత్యర్థులుగా కాకుండా భాగస్వాములుగా చూస్తుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రైతుల ప్రయోజనాలు.. ప్రజాధనం పరిరక్షణతో పాటు మిల్లింగ్ రంగం స్థిరత్వాన్ని దృష్టిలో ఉంచుకుని పరిష్కారం చూపుతామని స్పష్టం చేశారు. మిల్లర్లపై అనవసర భారం మోపే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని పేర్కొన్నారు.మిల్లర్లు సమర్పించిన వినతులను సానుకూలంగా మిగతా2లో...

# 'ప్రజాస్వామ్యం' కన్నీరు తుడిచిన హైకోర్టు!..

- ప్రజా ప్రాతినిధ్య చట్టంపై రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం చారిత్రాత్మక తీర్పు
- స్పీకర్ ట్రిబ్యునల్ నిర్ణయానికి భిన్నంగా హైకోర్టు తీర్పు
- ఎమ్మెల్యేల పార్టీ మార్పులపై కీలక సంకేతాలు
- తెలంగాణ రాజకీయ సమీకరణాల్లో మార్పులకు అవకాశం




**తొలి అక్షరం/హైదరాబాద్ సెప్టెంబర్ 18:** పార్టీ ఫిరాయింపుల అంశంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపింది. ప్రజా ప్రాతినిధ్య వ్యవస్థలో ఓటర్ల తీర్పుకు ఉన్న ప్రాధాన్యత, రాజ్యాంగ విలువల పరిరక్షణపై ఈ తీర్పు మరోసారి దృష్టిని కేంద్రీకరించింది. పార్టీ గుర్తుపై గెలిచి అనంతరం మరో పార్టీలోకి వెళ్లే ఎమ్మెల్యేల విషయంలో న్యాయస్థానాల జోక్యం భవిష్యత్ రాజకీయ పరిణామాలకు ప్రభావం చూపే అవకాశముందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.**ఫిరాయింపుల రాజకీయానికి హెచ్చరిక సంకేతం** తెలంగాణ రాజకీయాల్లో పార్టీ మార్పులు కొత్త విషయం మిగతా2లో...

# ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల




**తొలి అక్షరం/హైదరాబాద్ సెప్టెంబర్ 18:** తెలంగాణ ఆర్టీసీలో కార్మికులు ఎనిమిదేళ్లుగా ఎదురుచూస్తున్న గుర్తింపు సంఘం ఎన్నికలకు ఎట్టకేలకు షెడ్యూల్ విడుదలైంది. ఈనెల 21 నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానుంది. అక్టోబరు 9న ఎన్నికలు నిర్వహించి, 17న ఫలితాలు వెల్లడించనున్నట్టు అధికారులు తెలిపారు. 2016 జులై 19న ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించగా.. మళ్లీ ఇప్పుడు జరుగుతున్నాయి. **ఎన్నికల పూర్తి షెడ్యూల్ వివరాలు** సెప్టెంబర్ 21 (సోమవారం): పోటీ చేసేందుకు ఆసక్తి ఉన్న యూనియన్లు సమ్మతి పత్రాలను సమర్పించడం. సెప్టెంబర్ 22 (మంగళవారం): ఆయా డిపో మేనేజర్లు డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను సంబంధిత జిల్లాల డిప్యూటీ రిటర్నింగ్ అధికారులకు అందజేయడం, యూనియన్ల నుంచి అభ్యంతరాలు కోరడం. సెప్టెంబర్ 24 (గురువారం): ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరణకు ఆఖరి తేదీ. సెప్టెంబర్ 25 (శుక్రవారం): సంబంధిత డిపో మేనేజర్లు/యూనిట్ అధికారులతో చర్చించి అభ్యంతరాలను పరిష్కరించి తుది రూపు ఇవ్వడం. సెప్టెంబర్ 26 (శనివారం): పోటీ చేసే మిగతా2లో...



# ఈ నెల 28 నుంచి బంగారు ఉంగరం పథకం

**తొలి అక్షరం/హైదరాబాద్ సెప్టెంబర్ 18:** తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ సెప్టెంబర్ 28న నవజాత శిశువులకు ఒక గ్రాము బంగారు ఉంగరం అందించే పథకాన్ని ప్రారంభించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. తొలి విడత పంపిణీ కోసం 1.28 లక్షల బంగారు ఉంగరాలను ప్రభుత్వం మిగతా2లో...

# ప్రపంచం చూపు హైదరాబాద్ వైపు

**- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**తొలి అక్షరం/హైదరాబాద్ సెప్టెంబర్ 18:** ప్రపంచం హైదరాబాద్ వైపుచూస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఈమేరకు ఎక్స్ వేదికలో సీఎం పేర్కొన్నారు. కేవలం పెట్టుబడులు, వ్యాపారం కోసమే కాదు... ప్రపంచ భవిష్యత్తును తీర్చిదిద్దే జ్ఞానం, నైపుణ్యాలు, ప్రతిభ, ఆవిష్కరణలు, ఆలోచనల కోసమని అభిప్రాయపడ్డారు. గురువారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో ఎగ్జిక్యూటివ్ విద్య, పరిశోధన, ప్రపంచ నైపుణ్యాలు, పరిశ్రమలు, విద్యాసంస్థల సహకారం వంటి రంగాలలో భాగస్వామ్యాలను మరింత పటిష్టం చేసుకునేందుకు, తాను యూకేలోని ప్రముఖ బిజినెస్ స్కూల్స్,



విశ్వవిద్యాలయాల ప్రతినిధి బృందంతో సమావేశమైన విషయాన్ని ప్రస్తావించారు. డిసెంబర్ నుంచి హార్వర్డ్ ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. అదే సమయంలో ఎంఐటీ, పర్డ్యూ, యూనివర్సిటీ ఆఫ్ లండన్, వర్జీనియా టెక్, నార్త్‌ఈస్టర్న్ యూనివర్సిటీలతో కూడా సహకారాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. భారత్‌ఫ్యూచర్‌సిటీ ఈ దార్శనికతను మరింత ముందుకు తీసుకువెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తుకు అవసరమైన ప్రపంచ స్థాయి విద్యా కేంద్రం, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ప్రపంచ స్థాయి కంపెనీలు, అత్యాధునిక పరిశోధన ఒకచోట అందేలా చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచమే నేర్చుకునేలా, ఆవిష్కరణలు చేసేలా, పెట్టుబడులు పెట్టేందుకు అనువైన ప్రదేశంగా మార్చుతామని పేర్కొన్నారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లు...2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆదాయాన్ని సాధించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం పేర్కొన్నారు.

# సిద్ధిపేటలో ఆక్రమించుకున్న భూముల్లో పేదలకు ఇళ్లు నిర్మిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ రెడ్డి , తాను మాట్లాడే ప్రతి అంశానికి డాక్యుమెంట్లు, అధికారిక రికార్డులు ఉన్నాయని, సర్వే పూర్తయిన తర్వాత సాంకేతిక ఆధారాలతో వాస్తవాలు బయటకు వస్తాయని తెలిపారు. భూముల విషయంలో ప్రభుత్వం ఎవరినీ ఉద్దేశపూర్వకంగా ఇబ్బంది పెట్టదని, అయితే ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, ప్రైవేట్ పట్టా భూములు, భౌతిక స్వాధీనం, రెవెన్యూ రికార్డులు, ఎన్నికల అఫిడవిట్లలో చూపిన ఆస్తుల మధ్య తేడాలు ఉంటే వాటిని రికార్డుల ఆధారంగా పరిశీలించాల్సిందేనని అన్నారుకేసీఆర్ ఫామ్‌హౌస్ పరిసర భూములపై సమగ్ర సర్వే కేసీఆర్ ఫామ్‌హౌస్ పరిసరాల్లో ఉన్న భూముల విషయంలో స్థానికుల నుంచి వచ్చిన సమాచారాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తోందని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన ప్రకటన కూడా స్థానికుల నుంచి వచ్చిన సమాచారంపై ఆధారపడి ఉందని మంత్రి పేర్కొన్నారు. ఫామ్‌హౌస్‌కు సంబంధించిన భూముల్లో ప్రభుత్వ భూమి ఉన్నట్లు సర్వేలో తేలితే, చట్టప్రకారం ఆ భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని అర్హులైన పేదలకు, ముఖ్యంగా దళితులకు ఉపయోగించే అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. 2004 అఫిడవిట్‌లో భూములు లేవని చెప్పి.. ఇప్పుడు వందల ఎకరాలు ఎలా? అని ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కుటుంబ భూములపై జరుగుతున్న చర్చలో ఎన్నికల అఫిడవిట్లలో నమోదైన వివరాలు కూడా పరిశీలించాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. 2004 లోక్‌సభ ఎన్నికల అఫిడవిట్‌లో కెసిఆర్ తన పేరున వ్యవసాయ భూమి లేదని పేర్కొన్నారు. అలాంటప్పుడు తర్వాత కాలంలో విస్తారమైన భూములు ఎలా వచ్చాయి? పుట్టుకతోనే వందల ఎకరాల భూస్వాములమని చెబుతున్నప్పుడు, ఆ భూముల వివరాలు సంబంధిత ఎన్నికల అఫిడవిట్లలో ఎందుకు కనిపించలేదు? అని మంత్రి ప్రశ్నించారు. ఈ అంశంపై ప్రస్తుత వాదనలు, అప్పటి అఫిడవిట్ల వివరాల మధ్య ఉన్న తేడాలను రికార్డుల ఆధారంగా పరిశీలించాల్సి ఉందన్నారు. కెటిఆర్ కొడుకు పేరిట 40 ఎకరాల భూమిపై స్పందిస్తూ నూనూగు మీసాల పిల్లోడు ఏ వ్యాపారం చేశాడని ఇంత భూమి వచ్చిందని మంత్రి ప్రశ్నించారు. హరీశ్‌రావు అఫిడవిట్‌పైనా ప్రశ్నలు హరీశ్‌రావు తన ఎన్నికల అఫిడవిట్‌లో చూపిన భూములు, ప్రస్తుతం ఉన్న భూములు, భౌతిక స్వాధీనం, ట్రస్ట్ పేర్లతో ఉన్న భూములు తదితర అంశాలను కూడా పరిశీలిస్తామని మంత్రి తెలిపారు. అఫిడవిట్‌లో ఎంత చూపించారు? రికార్డుల్లో ఎంత ఉంది? భౌతికంగా ఎంత ఉంది? బినామీ పేర్లలో ఏమైనా ఉందా? అన్నది అధికారిక రికార్డుల ఆధారంగా తేలాలని అన్నారు. అఫిడవిట్‌లో చూపిన విస్తీర్ణం కంటే ఎక్కువ భూమి ఉన్నట్లు తేలితే దాని చట్టబద్ధతను పరిశీలిస్తామని చెప్పారు. ఒక గుంట తేడా ఉన్నా అది ఎవరి పేరున, ఏ హక్కుతో ఉందో రికార్డుల ద్వారా తేలాలని అన్నారు. హరీశ్‌రావు కుటుంబ సభ్యులు మాజీ సైనికుడి నుంచి భూములు కొనుగోలు చేశారన్న వాదనపై కూడా మంత్రి స్పందించారు. భూమి లావాదేవీ జరిగితే దానికి సంబంధించిన రిజిస్ట్రేషన్, పట్టా, ఇతర చట్టబద్ధమైన డాక్యుమెంట్లు ఉండాలి. ఆ డాక్యుమెంట్లు, వాటి వెనుక ఉన్న రికార్డులు ఏమిటో పరిశీలిస్తాం" అని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ సైనికుల పేర్లతో జరిగిన భూ లావాదేవీలకు సంబంధించిన పత్రాలను కూడా అధికారికంగా పరిశీలిస్తామని చెప్పారు. ఏదైనా పత్రం తప్పుదోవ పట్టించే విధంగా ఉన్నట్లు తేలితే, చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. సిద్ధిపేట ప్రాంతంలో భూ అక్రమాలను వెలికి తీసి అక్కడ ఇందిరమ్మ టవర్స్ నిర్మిస్తామని వివరించారు. రైతులకు అండగా ప్రజాప్రభుత్వం అసైన్డ్ భూములకు సంబంధించి ప్రభుత్వం స్పష్టమైన వైఖరితో ఉందని మంత్రి తెలిపారు. అసైన్డ్ భూముల విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం గతంలో ఇచ్చిన అసైన్డ్ భూములపై ఒరిజినల్ పట్టాలు ఉన్నవారిని ఇబ్బంది పెట్టబోమని స్పష్టం చేశారు. పట్టాలు కలిగిన అసైన్డ్ భూములను లాక్కునే ఉద్దేశం ప్రభుత్వానికి లేదన్నారు. ఈ మేరకు అధికారులకు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. ముందుగా అసైన్డ్ భూముల పూర్తి వివరాలను తేల్చి, ఆ తర్వాత పక్కనే ఉన్న భూములపై అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రంగనాయకసాగర్ భూముల వ్యవహారంపై రికార్డుల పరిశీలన రంగనాయకసాగర్ పరిసర భూముల విషయంలో అప్పటి ఇరిగేషన్ శాఖ రికార్డులు, ఎఫ్‌టిఎల్ , బఫర్ జోన్, రెవెన్యూ రికార్డులు, రిజిస్ట్రేషన్ వివరాలను పరిశీలించాల్సి ఉందని మంత్రి తెలిపారు. అప్పటి పరిస్థితుల్లో సంబంధిత భూములపై శాఖల మధ్య జరిగిన లేఖాచారాలు, భూముల వర్గీకరణలో మార్పులు, రిజిస్ట్రేషన్ జరిగిన విధానం, రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వ నిధులు వినియోగించారా లేదా వంటి అంశాలపై పూర్తి వివరాలు సేకరిస్తామని చెప్పారు. ఇరిగేషన్ శాఖ ఎంత భూమి అవసరమని కోరింది? తర్వాత ఆ భూమి రికార్డుల్లో ఏ మార్పులు జరిగాయి? ఎంత మొత్తానికి రిజిస్ట్రేషన్ జరిగింది? అన్నది డాక్యుమెంట్ల ద్వారా తేలాలని మంత్రి అన్నారు. వట్టినాగులపల్లి భూమిపై వివరణ 'వట్టినాగులపల్లి భూమికి తనకు ప్రత్యక్ష యాజమాన్య సంబంధం లేదని మంత్రి స్పష్టం చేశారు. ఆ భూమి నాది కాదు. డెవలప్‌మెంట్ కోసం తీసుకున్నాం. నేను రాజకీయాల్లోకి రాకముందే వ్యాపార రంగంలో ఉన్నాను. నా ప్రాజెక్టులకు అనుమతులు గత ప్రభుత్వాల సమయంలోనే వచ్చాయి. అదే ప్రభుత్వాలు వాటిని నిలిపివేసిన సందర్భాలు కూడా ఉన్నాయని తెలిపారు. నేను మంత్రి అయిన తర్వాత తన కుమారుడు వ్యాపారంలోకి రాలేదని, కుటుంబ సభ్యులను రాజకీయ వివాదాల్లోకి లాగడం సరైంది కాదని మంత్రి అన్నారు.

# 'ప్రజాస్వామ్యం' కన్నీరు తుడిచిన హైకోర్టు!..

(మొదటి పేజీ తరువాయి)

కాకపోయినా.. వాటిపై చర్యల విషయంలో చాలాకాలంగా చర్చ కొనసాగుతోంది. అధికార సమీకరణాల్లో భాగంగా ఎమ్మెల్యేలను ఆకర్షించడం, ప్రతిపక్ష బలాన్ని తగ్గించడం వంటి రాజకీయ వ్యూహాలు గతంలోనూ కనిపించాయి. అయితే ప్రజల ఓట్లతో గెలిచిన ప్రతినిధులు పార్టీ మారినప్పుడు రాజీనామా చేసి తిరిగి ప్రజా తీర్పు కోరాలనే డిమాండ్ కూడా తరచూ వినిపించింది. తాజా పరిణామాలు పార్టీ ఫిరాయింపులపై రాజకీయ పార్టీల్లోనూ, ప్రజల్లోనూ కొత్త చర్చకు కారణమయ్యాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో భవిష్యత్‌లో తీసుకునే నిర్ణయాలపై ఆసక్తి నెలకొంది. **రెండు పార్టీల మధ్య ఇరుక్కున్న నేతలు** బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన కొందరు ఎమ్మెల్యేల రాజకీయ పరిస్థితిపై ప్రస్తుతం చర్చ జరుగుతోంది. పార్టీ మారిన తర్వాత ఆశించిన స్థాయిలో ప్రాధాన్యం, అభివృద్ధి పనులు, రాజకీయ గుర్తింపు లభించడం లేదనే అసంతృప్తి కొందరు నేతల్లో వ్యక్తమవుతోందని కథనం పేర్కొంటోంది. పార్టీ మారే సమయంలో ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం, నియోజకవర్గాల్లో ఎదురవుతున్న సమస్యలు, స్థానిక రాజకీయ ఒత్తిళ్లు నేతలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఫలితంగా కొందరు నేతలు తిరిగి పాత రాజకీయ వేదిక వైపు చూస్తున్నారనే చర్చ కూడా సాగుతోంది. **అధికార పార్టీలోనూ అసంతృప్తి స్వరాలు** కొత్తగా చేరిన ఎమ్మెల్యేలకు పార్టీలో సమన్వయం, పదవులు, ప్రాధాన్యత వంటి అంశాల్లో ఎదురవుతున్న సమస్యలు అసంతృప్తికి కారణమవుతున్నాయని విశ్లేషణలు చెబుతున్నాయి. కొందరు ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గ అభివృద్ధి పనులపై బహిరంగంగా స్పందించడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీస్తోంది. రాజకీయాల్లో పార్టీ మార్పు అనేది కేవలం అధికార సమీకరణాలకు మాత్రమే పరిమితం కాకుండా.. వ్యక్తిగత రాజకీయ భవిష్యత్తుపైనా ప్రభావం చూపుతుందనే అంశం తాజా పరిణామాలతో మరోసారి తెరపైకి వచ్చింది. **భవిష్యత్ అడుగులపై ఉత్కంఠ** హైకోర్టు తీర్పు తర్వాత ఫిరాయింపు ఎమ్మెల్యేల భవిష్యత్ కార్యాచరణపై ఆసక్తి నెలకొంది. న్యాయపరమైన పరిణామాలు, నియోజకవర్గాల్లో ప్రజాభిప్రాయం, ఆయా పార్టీల వైఖరి ఆధారంగా వారి రాజకీయ ప్రయాణం ఏ దిశగా సాగుతుందనేది కీలకంగా మారింది. పార్టీ మార్పులు తాత్కాలిక రాజకీయ లాభాలను అందించినా.. దీర్ఘకాలంలో ప్రజల విశ్వాసం, రాజకీయ స్థిరత్వం, స్థానిక బలంపై ప్రభావం చూపుతాయని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు.




## మా ఆస్తులు తీసుకొని రూ.వెయ్యి కోట్లు ఇవ్వు: కేటీఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్ :సెప్టెంబర్ 18:** మా ఆస్తులు తీసుకొని రూ.వెయ్యి కోట్లు ఇస్తే చాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. శుక్రవారం నాంపల్లి ఏసీబీ కోర్టుకు హాజరైన విలేకర్లతో మాట్లాడుతూ.. 'కేసీఆర్ వెయ్యి ఎకరాలు దోచుకున్నా రని రేవంత్‌రెడ్డి అసత్య ప్రచారం చేశారు. ఇటీవల అసెంబ్లీలో 67 ఎకరాలే ఉన్నాయన్నారు. రూ.వెయ్యి కోట్లు ఇస్తే మీరు ఎక్కడ సంతకం పెట్టమంటే అక్కడ పెడతా. మిగిలిన 99వేల కోట్లతో పథకాలు అమలుచేయండి' అని కేటీఆర్ అన్నారు.

## ఈ నెల 28 నుంచి బంగారు ఉంగరం పథకం

(మొదటి పేజీ తరువాయి)

సమీకరించింది. ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఆసుపత్రుల్లో జన్మించే శిశువులందరికీ ఈ ఉంగరాలను అందించనున్నట్లు అధికారిక ప్రకటనలో తెలిపింది.

ప్రతి బంగారు ఉంగరానికి ప్రత్యేక సీరియల్ నంబర్ ఉంటుంది. అలాగే ఉంగరాలను ట్యాంపర్ ప్రూఫ్ ప్యాకేజింగ్‌లో అందించనున్నారు. ఈ పథకం ప్రయోజనం పొందాలంటే లబ్ధిదారులు తమిళనాడు శాశ్వత నివాసితులై ఉండాలి అని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## సమన్వయంతో పని చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

పని చేసి విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. క్రీడాశాఖ ముఖ్య ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్‌తో కలిసి సంజయ్ జాజు శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. 'జాతీయ క్రీడల తర్వాత అంతటి ప్రాధాన్యత కలిగిన టోర్నమెంట్ ఖేలో ఇండియా యూత్ గేమ్స్. అన్ని విభాగాలు సమన్వయంతో పని చేసి క్రీడలను విజయవంతం చేయాలని' సంజయ్ జాజు తెలిపారు.

## తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిరవధిక వాయిదా..

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ ప్రకటనలు, బిల్లుల ఆమోదంతో కీలక అంశాలు చర్చకు వచ్చాయి. మూడు ప్రభుత్వ తీర్మానాలకు సభ ఆమోదం తెలిపింది. అలాగే సభ ముందుకు వచ్చిన నాలుగు బిల్లులకూ ఆమోదం లభించింది. సెప్టెంబర్ 7న ప్రారంభమైన తెలంగాణ అసెంబ్లీ సమావేశాల తొలిరోజే అసెంబ్లీ ప్రధాన గేటు వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

ప్రభుత్వ హామీల అమలును నిరసిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నల్ల దుస్తులు, నినాదాలు ఉన్న నల్ల టీషర్టులతో అసెంబ్లీకి చేరుకున్నారు. వారిని పోలీసులు అసెంబ్లీ ప్రాంగణంలోకి వెళ్లకుండా అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. సమావేశాల్లో నాలుగు స్వల్పకాలిక చర్చలు కూడా జరిగాయి. ఇక 119 మంది సభ్యులున్న తెలంగాణ అసెంబ్లీలో ప్రస్తుతం పార్టీల బలాబలాల విషయానికి వస్తే.. కాంగ్రెస్‌కు 66 మంది, బీఆర్ఎస్‌కు 37 మంది, బీజేపీకి 8 మంది, ఎంఐఎంకు 7 మంది, సీపీఐకి ఒక సభ్యుడు ఉన్నారు.

## రైతులు, మిల్లర్ల ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి ఉత్తమ్

(మొదటి పేజీ తరువాయి)

పరిశీలించి సాధ్యమైన పరిష్కారాలను చూపుతామని మంత్రి తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సరఫరాలపై అధికారులతో ప్రత్యేకంగా కసరత్తు చేయాలని సూచించినట్లు చెప్పారు. సమస్యలపై మరోసారి నాలుగైదు రోజుల్లో మిల్లర్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. ఏకపక్ష నిర్ణయాలకు తావులేకుండా చర్చల ద్వారానే సమస్యలను పరిష్కరిస్తామని ఉత్తమ్ అన్నారు. రైతుల ప్రయోజనాలు, ప్రజాధనం, మిల్లింగ్ రంగం స్థిరత్వం మధ్య సమతుల్యత సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేస్తూ.. ప్రస్తుతం కొనసాగుతున్న సమ్మెను విరమించి ప్రభుత్వంతో చర్చలకు సహకరించాలని మిల్లర్లకు విజ్ఞప్తి చేశారు.

## ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

(మొదటి పేజీ తరువాయి)

యూనియన్లకు తుది ఓటర్ల జాబితా పంపిణీ, పోటీలో ఉండే యూనియన్లకు గుర్తుల కేటాయింపు, జిల్లాల డీసీఎల్లు తుది ఓటర్ల జాబితాను ప్రధాన రిటర్నింగ్ అధికారికి సమర్పించడం. సెప్టెంబర్ 29 (మంగళవారం): పోటీ చేసే యూనియన్ల నమూనా బ్యాలెట్ పత్రాలను డీసీఎల్ వద్ద నుంచి సేకరించడం. అక్టోబర్ 09 (శుక్రవారం): పోలింగ్ తేదీ (ఉదయం 5:00 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల వరకు). అక్టోబర్ 14 & 15: పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ. అక్టోబర్ 17 (శనివారం): ఫలితాల ప్రకటనగుర్తింపు ఇలా ఆర్టీసీలో అనేక కార్మిక సంఘాలు ఉన్నప్పటికీ ఎన్నికల్లో గెలిచిన సంఘాలనే గుర్తింపు సంఘంగా పరిగణిస్తారు. ఈ గుర్తింపు సంఘాలు రీజియన్, రాష్ట్రస్థాయిలో ఉంటాయి. రెండింటికీ వేర్వేరు బ్యాలెట్ పత్రాలతో ఎన్నికలు నిర్వహిస్తారు. కార్మికుల వేతనాలు, బోనస్‌లు, డీఏలు, సర్వీస్ నిబంధనలు తదితర సమస్యలపై సంస్థ యాజమాన్యం ప్రభుత్వంతో చర్చలు జరిపే చట్టబద్ధమైన హక్కు ఈ సంఘానికే ఉంటుంది. కార్మికుల తరఫున ఒప్పందాలు చేసుకోవడంలోనూ గుర్తింపు సంఘం కీలకంగా వ్యవహరిస్తోంది. రీజియన్‌లో పనిచేసే అధికారి స్థాయి మినహా మిగిలిన ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులందరికీ ఓటు హక్కు ఉంటుంది. 2018లో ఈ ఎన్నికలు జరగాల్సి ఉండగా అప్పటి ప్రభుత్వం నిర్వహించలేదు.

## వాళ్లలాగా నేను కబ్జాలు పెట్టలేదు: హరీష్ రావు

(మొదటి పేజీ తరువాయి)

సొమ్ము దోచుకోలేదన్నారు. సిద్దిపేట ప్రజలు తన పని చూసి ఏడు సార్లు గెలిపించారని, తనని దీవించారని, కాంగ్రెస్ వాళ్లు అంత భయపడాల్సిన అవసరం లేదని, మా సిద్దిపేట అంటేనే ప్రేమ, ఆప్యాయతకు, ఆతిథ్యానికి చిరునామా అని ప్రశంసించారు. సిద్దిపేటకు ఎవరు వచ్చినా కడుపునిండా అన్నం పెడతాం, ప్రేమగా మాట్లాడుతానని హరీష్ రావు పేర్కొన్నారు. అంత మంది పోలీసులు పెట్టుకొని భయపడుకుంటూ రావాల్సిన అవసరం కాంగ్రెస్ వాళ్లకు లేదన్నారు.

## మసీదులో ఆత్మాహుతి దాడి..15 మంది మృతి



**తొలి అక్షరం/హైదరాబాద్ సెప్టెంబర్ 18:** పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని కోహాట్ జిల్లాలో శుక్రవారం ప్రార్థనల సమయంలో ఒక మసీదులో ఆత్మాహుతి దాడి జరిగింది. ఈ ఘటనలో 15 మంది మృతి చెందగా, 30 మందికి పైగా గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. పేలుడు ధాటికి మసీదు గోడ కూలిపోయింది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# దంతాలపల్లి బీజేవైఎం అధ్యక్షుడిగా అల్లం చంద్రశేఖర్ నియామకం



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) సెప్టెంబర్ 18:** భారతీయ జనతా యువ మోర్చా బీజేవైఎం దంతాలపల్లి మండల నూతన అధ్యక్షుడిగా అల్లం చంద్రశేఖర్ నియమితులయ్యారు. బీజేవైఎం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు దిడ్డి మహేష్ ఆధ్వర్యంలో ఈ నియామకం చేపట్టినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా దంతాలపల్లి మండల అధ్యక్షుడిగా ఎంపికైన అల్లం చంద్రశేఖర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతను అప్పగించిన బీజేవైఎం జిల్లా కమిటీకి, మండల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ బలోపేతమే ధ్యేయంగా నిరంతరం శ్రమిస్తానని, గ్రామీణ, బూత్ స్థాయిల నుండి బిజెపిని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. పార్టీ సిద్ధాంతాలను, భావజాలాన్ని గౌరవిస్తూ సంస్థాగతంగా పార్టీని ముందుకు తీసుకెళ్తానని పేర్కొన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన జిల్లా, మండల స్థాయి ముఖ్య నాయకులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# మెగా ఉద్యోగ మేళా పోస్టర్‌ను ఆవిష్కరించిన చౌటుప్పల్ డీఎస్పీ మధుసూదన్ రెడ్డి, సీఐ మన్మధ కుమార్

**ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు బంగారు అవకాశం..**

**తంగడపల్లిలో మెగా ఉద్యోగ మేళా**

**50కి పైగా కంపెనీలు.3,000 కి పైగా ఉద్యోగ అవకాశాలు**

**తొలి అక్షరం/చౌటుప్పల్ సెప్టెంబర్ 18:** మునుగోడు నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తంగడపల్లిలో మెగా ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆసరా ఫౌండేషన్ చైర్మన్ బొల్ల శివశంకర్ ఆధ్వర్యంలో ఈ నెల 27న నిర్వహించనున్న మెగా ఉద్యోగ మేళాకు సంబంధించిన పోస్టర్‌ను చౌటుప్పల్ డీఎస్పీ మధుసూదన్ రెడ్డి, సీఐ మన్మధ కుమార్




ఆవిష్కరించారు. సెప్టెంబర్ 27న ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తంగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉద్యోగ మేళా జరగనుంది. ఇందులో 50కి పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొని 3,000కి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. కంపెనీలు, తయారీ రంగం, బీపీఓ, సమాచార సాంకేతికతసాఫ్ట్‌వేర్, ఆరోగ్య సంరక్షణ, బ్యాంకింగ్, రిటైల్‌అమ్మకాలు, మార్కెటింగ్ తదితర




రంగాల్లో ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. మునుగోడు నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ విద్యార్హతలకు అనుగుణంగా ఉద్యోగాలు పొందాలని ఆసరా ఫౌండేషన్ నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో దోర్నాల గజేందర్, సంగిశెట్టి ధనుంజయ్, సిలివేరు విజయ్, సింగం కృష్ణ, చామల చింటూ, సిలివేరు ప్రభాస్, గంజి స్వామి మరియు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల ఆరోగ్యంపై సర్పంచ్ తంగేళ్ల వెంకటేశం ప్రత్యేక శ్రద్ధ

- **దివిస్ సంస్థ సహకారంతో మందోల్లగూడెం, తూర్పుగూడెం ప్రాథమిక పాఠశాలల్లో ఆరోగ్య శిబిరం**



**తొలి అక్షరం/చౌటుప్పల్ సెప్టెంబర్ 18:** చౌటుప్పల్ మండలం మందోల్లగూడెం గ్రామంలోని విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ మందోల్లగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ తంగేళ్ల వెంకటేశం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. దివిస్ సంస్థ సహకారంతో మందోల్లగూడెం, తూర్పుగూడెం ప్రాథమిక పాఠశాలల్లో నిర్వహించిన ఈ ఆరోగ్య శిబిరంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి, అవసరమైన మందులను అందజేయడంతో పాటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ తంగేళ్ల వెంకటేశం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువులో కూడా రాణించగలరని, గ్రామంలోని పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం దివిస్ సంస్థ ముందుకు వచ్చి ఆరోగ్య శిబిరం నిర్వహించడం పట్ల ఆయన అభినందనలు తెలిపారు. గ్రామపంచాయతీ అభివృద్ధితో పాటు విద్యార్థుల సంక్షేమానికి కూడా ప్రాధాన్యత ఇస్తున్న సర్పంచ్ తంగేళ్ల వెంకటేశం చొరవతో ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మచ్చగిరి, వార్డు సభ్యురాలు భవాని రామకృష్ణ, డాక్టర్ నరేష్, పాఠశాల ఉపాధ్యాయులు, హెల్త్ సెంటర్ సిబ్బంది, దివిస్ సంస్థ అధికారులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరించాలి

**- మిల్లింగ్ నిలిపివేతపై ఆర్డీవో శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేసిన జిల్లా రైస్ మిల్లర్స్ ప్రతినిధులు**

**తొలి అక్షరం/చౌటుప్పల్, సెప్టెంబర్ 18:** ధాన్యం మిల్లింగ్ సమయంలో ఎదురవుతున్న తరుగులు, బిల్లింగ్ ప్రక్రియలో నష్టాలు, ఎఫ్‌సీఐ ద్వారా బాయిల్డ్ రైస్ స్వీకరణకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మిల్లర్లు మాట్లాడుతూ ధాన్యం మిల్లింగ్ సమయంలో డ్యామేజ్, నూకలు, ఇతర తరుగులు సుమారు 15 నుంచి 20 శాతం



వరకు వస్తున్నాయని తెలిపారు. అయితే బిల్లింగ్ సమయంలో ఈ తరుగులను సరైన విధంగా లెక్కలోకి తీసుకోకపోవడం వల్ల రైస్ మిల్లులకు తీవ్ర ఆర్థిక నష్టం కలుగుతోందని పేర్కొన్నారు. దీంతో ప్రస్తుత పరిస్థితుల్లో ధాన్యం మిల్లింగ్ చేయడం ఆర్థికంగా భారంగా మారిందని వివరించారు. అలాగే ఎఫ్‌సీఐ ద్వారా బాయిల్డ్ రైస్ స్వీకరణకు సంబంధించిన సమస్యలపై కూడా ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఆర్డీవోను కోరారు. సెప్టెంబర్ 7న జరిగిన రాష్ట్ర రైస్ మిల్లర్స్ ప్రెస్‌మీట్‌లో తీసుకున్న నిర్ణయం మేరకు, యాదాద్రి భువనగిరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేటి నుంచి జిల్లాలోని రైస్ మిల్లుల్లో మిల్లింగ్ కార్యక్రమాలను నిలిపివేయాలని నిర్ణయించినట్లు ప్రతినిధులు తెలిపారు. ప్రభుత్వం మిల్లర్ల సమస్యలను పరిశీలించి, తగిన పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మంచిగంటి భాస్కర్, కోశాధికారి అశోక్‌తో పాటు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతుల గోడు విన్న రాజగోపాల్‌రెడ్డి.. రూ.20 లక్షలతో పిలాయిపల్లి కాల్వ ప్రక్షాళనకు శ్రీకారం

**పిలాయిపల్లి కాల్వలో గుర్రపుడెక్క తొలగింపు పనులకు శ్రీకారం.**

**రూ.20 లక్షల సీఎస్‌ఆర్ నిధులతో పనులు ప్రారంభం**

**తొలి అక్షరం/చౌటుప్పల్. సెప్టెంబర్ 18:** చౌటుప్పల్ మండల రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి ఇబ్బందులపై మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపారు. బండరావిరాల నుంచి పెద్దకాపర్తి వరకు పిలాయిపల్లి కాల్వలో పేరుకుపోయిన గుర్రపుడెక్క ఆకులను తొలగించే పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సహకారంతో, దివిస్ లేబొరేటరీస్ యాజమాన్యం సౌజన్యంతో సీఎస్‌ఆర్ నిధుల నుంచి రూ. 20 లక్షల వ్యయంతో ఈ పనులు చేపట్టారు. బండరావిరాల వద్ద ఇరిగేషన్ ఈఈ రాధాకృష్ణ, డీఈ కృష్ణారెడ్డితో కలిసి చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఆకుల ఇంద్రసేనారెడ్డి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆకుల ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ..




పిలాయిపల్లి కాల్వలో గుర్రపుడెక్క పూర్తిగా పేరుకుపోవడంతో కాల్వ ద్వారా నీరు సక్రమంగా రాక చౌటుప్పల్ మండల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నార ని తెలిపారు. రైతుల సమస్యను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లగానే ఆయన వెంటనే స్పందించి, ప్రత్యేక చొరవతో దివిస్ యాజమాన్యంతో మాట్లాడి రూ. 20 లక్షల సీఎస్‌ఆర్ నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. కాల్వలో పేరుకుపోయిన గుర్రపుడెక్క తొలగింపు పూర్తయితే నీటి ప్రవాహానికి అడ్డంకులు తొలగి రైతులకు సాగునీరు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు. రైతుల సమస్యను గుర్తించి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి, సహకరించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి, సీఎస్‌ఆర్ నిధులు



అందించిన దివిస్ లేబొరేటరీస్ యాజమాన్యానికి రైతుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు భీమిడి ప్రదీప్‌జీ, పోచంపల్లి సింగిల్ విండో చైర్మన్ పాక మల్లేష్‌యాదవ్, జూలూరు సింగిల్ విండో చైర్మన్ కళ్లెం రాఘవరెడ్డి, సింగిల్ విండో వైస్‌చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, చౌటుప్పల్, పోచంపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, ఉప్పునూతల వెంకటేష్‌యాదవ్, సర్పంచులు చిన్నకొండూరు తీగుళ్ల చంద్రయ్య, పోచంపల్లి సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాసుల అంజయ్యగౌడ్, ఫిలాయిపల్లి సర్పంచ్ పెరుమాండ్ల మహాలక్ష్మి దానయ్య, మాజీ ఎంపీటీసీ బద్దం కొండల్‌రెడ్డి, జిల్లా నాయకులు నల్ల నరేందర్‌రెడ్డి, ఢిల్లీ శేఖర్‌రెడ్డి, చేవెళ్లి కృష్ణ, సంతు, ఫకీరు యాదిరెడ్డి, దివిస్ అధికారి గోపి తదితరులతో పాటు చౌటుప్పల్, పోచంపల్లి మండలాల రైతులు పాల్గొన్నారు.


# కిశోర బాలికలకు హెచ్‌పీవీ టీకాలు

**- ట్రినిటీ హైస్కూల్‌లో ఉచితంగా వ్యాక్సినేషన్ కార్యక్రమం**



**తొలి అక్షరం/చౌటుప్పల్, సెప్టెంబర్ 18:** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ట్రినిటీ హైస్కూల్‌లో శుక్రవారం కిశోర బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. చౌటుప్పల్ వైద్యాధికారి డాక్టర్ కాటంరాజు ఆధ్వర్యంలో 14 సంవత్సరాలు పైబడిన బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ టీకాలను వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కాటంరాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కిశోర బాలికల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు. బాలికలు ఆరోగ్యంగా ఉండేందుకు హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను ఉచితంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. తల్లిదండ్రులు, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ట్రినిటీ హైస్కూల్ చైర్మన్ కృష్ణారావు, ప్రిన్సిపాల్ మంజుల, ఎం.ఎల్.హెచ్.పీ పి. పారిజాత, ఏఎన్‌ఎం సి.హెచ్. యాదమ్మ, ఆశా కార్యకర్తలు ఎం. అనిత, సి.హెచ్. మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్నా మిన్న అన్నదానం...: ఇంచార్జ్ టౌన్ ఎస్హెచ్ఓ అంజలి



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 18:** అన్ని దానాల కన్నా మిన్న అన్నదానమని ఇంచార్జ్ పట్టణ స్టేషన్ హౌస్ ఆఫీసర్ అంజలి అన్నారు. పురపాలక సంఘ పరిధిలోని 20వ వార్డు పత్తిపాకలో రామరాజు యాకన్న ఆధ్వర్యం శుక్రవారం వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహాన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది.. ఈ సందర్భంగా యాకన్న మాట్లాడుతూ.. మహన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పత్తిపాక విగ్రహ కమిటీ సభ్యులకు సహకరించిన వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.. అదేవిధంగా టౌన్ సిఐ అంజలి అన్నదాన కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేశారు.. ఈ సందర్భంగా ఆమెకు విగ్రహ కమిటీ సభ్యులు శాల్వాతో సత్కరించి సన్మానం చేశారు.. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి అజయ్, సోమవారం రంజిత్, గద్దల మధు, ఇల్లుటూరి వేణు శోభన్ బాబు అల్వాల ముఖేష్ మద్యం సతీష్ హరిబాబు అఖిల్ సాజిత్ యశ్వంత్ యువతేజ సాత్విక్ పవన్ సాయి రిత్విక్ ఉదయ్ వినీల్ పాల్గొన్నారు.



# వేములపల్లిలో నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీవో రమణారెడ్డి




**తొలి అక్షరం/మిర్యాలగూడ సెప్టెంబర్18:** నల్లగొండ జిల్లా వేములపల్లి మండల కేంద్రంలోని సాగర్ ఎడమ కాలువ వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ నర్రా శ్రీజా రెడ్డి పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. సమన్వయంతో పని చేస్తూ ఎలాంటి ఇబ్బందులు ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేమనపల్లి ఎస్సై డి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# గణనాథునికి ఘనంగా కుంకుమ పూజ



**తొలి అక్షరం/ఖమ్మం జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18:** జిల్లా కేంద్రంలో స్థానిక, శ్రీనివాస్ నగర్ టీచర్స్ కాలనీలో, గణపతి ఉత్సవాలు ఘనంగా, కొనసాగుతున్నాయి దీనిలో, భాగంగా గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు,మహిళలు అధిక సంఖ్యలో, పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమం నిర్వహించారు, అందరూ ఆయురారోగ్యంగా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నారు ప్రతి సంవత్సరం వినాయక చవితి, పండుగను,అందరం కలిసికట్టుగా,తొమ్మిది రోజులు ఆనందోత్సవాలతో జరుపుకుంటామని ఈసంవత్సరం కూడా గణేష్ మండపం వద్ద, కుంకుమ పూజలు అన్నదానం అటువంటి కార్యక్రమాలు, నిర్వహిస్తున్నామని కమిటీ తెలిపారు ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగిందని కమిటీ, సభ్యులు తెలిపారు

## టేకుల సోమవారంకి చెందిన బిజెపి నాయకుడు కీర్తి వెంకటేశంకు ఆర్థిక సాయం అందజేసిన బిజెపి రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్



**తొలి అక్షరం/వలిగొండ, సెప్టెంబర్ 18:** ఆపదలో ఉన్న ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్తకు, అండగా ఉండడమే నా ధ్యేయమని, తనవంతుగా పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బోళ్ల సుదర్శన్,, బందారపు లింగస్వామి, బచ్చు శ్రీనివాస్, రాచకొండ కృష్ణ, రంజిత్ రెడ్డి, మైసోల్ల రామ నర్సు, దయాకర్, రేగురి అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గొట్టం దామోదర్ మృతికి సమ్మయ్య గౌడ్ సంతాపం

**పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు**

**కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ సెప్టెంబర్ 18:** కేసముద్రం మున్సిపాలిటీ 1వ వార్డుకు చెందిన గొట్టం దామోదర్ మృతి చెందగా, ఆయన పార్థివదేహాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ సందర్శించారు. పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన, మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. దామోదర్ మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. రంజిత్, లక్ష్మణ్, కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం





**తొలి అక్షరం/పెద్దవంగర;సెప్టెంబర్18:** మండలం లోని వడ్డే కొత్త పల్లి గ్రామ పంచాయితీ ఆవరణంలో ప్రగతి సేవాసమితి సారథ్యంలో గ్రామ సర్పంచ్ దంతాలపల్లి పరుశరాములు ఉప సర్పంచ్ ఎర్రగొల్ల రమేష్ ప్రోత్సాహంతో శంకర కంటి ఆసుపత్రి సహకారంతో వృద్ధులకు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసి వారికి బిపి, షుగర్ కంటి వైద్య పరీక్షలు నిర్వహించి శంకరా కంటి ఆసుపత్రి నానక్ రామ్ గూడ కంటి ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించడం జరుగుతుంది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ దంతాలపల్లి పరుశరాములు, ఉప సర్పంచ్ ఎర్ర గొల్ల రమేష్ మాట్లాడుతూ గ్రామంలో మసక బారిన వృద్ధుల కళ్ళలో వెలుగులు నింపుకోవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్. మండల కోఆర్డినేటర్ జలగం రామ్మూర్తి. వివిధ గ్రామాల కోఆర్డినేటర్లు బి జలగం విజయ, సుమలత, త్రివేణి, అరవింద్.వృద్ధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రామన్నగూడెంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**• ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కృషితో**

**ఇద్దరు లబ్ధిదారులకు రూ.62 వేల ఆర్థిక సాయం**



**తొలి అక్షరం/నర్సింహులపేట సెప్టెంబర్ 18:** మండలంలోని రామన్నగూడెం గ్రామంలో డోర్నకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ కృషి మేరకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. గ్రామ పార్టీ అధ్యక్షులు బేతమల్ల వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎండీ. చాంద్ బేబీ రూ.32,000, దారిల్లి భద్రమ్మకు రూ.30,000 విలువైన చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ ద్వారా పేద, నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి సహాయం అందించేందుకు ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ అధ్యక్షులు ఎండీ. మహబూబ్ ఖాన్, మండల బీసీ అధ్యక్షులు గుండగాని వెంకన్న, తోకల వెంకట్ రెడ్డి, కొండ్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చెల్లమల్ల అంజయ్య, కొత్త జన్నయ్య, కుజలా సర్వేష్, గులగట్టు ఎల్లయ్య, దుండి జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా రాజగోపాల్‌రెడ్డి గోశిక వినయ్‌కుమార్


**- కిడ్నీ వ్యాధిగ్రస్తుడి అత్యవసర డయాలసిస్‌కు రూ.లక్ష ఎల్‌ఓసీ అందజేత**




**తొలి అక్షరం/చౌటుప్పల్. సెప్టెంబర్ 18:** చౌటుప్పల్ పట్టణంలోని 18వ వార్డుకు చెందిన పి. ఓంప్రకాశ్ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ అత్యవసర డయాలసిస్ అవసరమైన విషయం తెలుసుకున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వెంటనే స్పందించారు. ఆయన సహకారంతో బాధితుడి వైద్య చికిత్స నిమిత్తం రూ.1,00,000 విలువైన ఎల్‌ఓసీని అందజేశారు.బాధితుడి పరిస్థితిని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, అత్యవసర వైద్య సహాయం అందేలా చొరవ చూపడంలో పురపాలక వైస్‌చైర్మన్ గోశిక వినయ్‌కుమార్ కీలకంగా వ్యవహరించారు. ప్రజలకు వైద్యపరమైన ఇబ్బందులు ఎదురైనప్పుడు అందుబాటులో ఉంటూ, అవసరమైన సహాయం అందించేందుకు ఆయన చేస్తున్న కృషిని స్థానికులు అభినందించారు.ప్రజల ఆరోగ్య సమస్యలపై స్పందించి, అత్యవసర సమయంలో ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి, ఇందుకు చొరవ చూపిన వైస్‌చైర్మన్ గోశిక వినయ్‌కుమార్‌కు ఓంప్రకాశ్ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కామిశెట్టి భాస్కర్, గుగులోతు శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వినాయక యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

**- భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు**





**తొలి అక్షరం/పెద్దవంగర;సెప్టెంబర్18:** మండలంలో వడ్డేకొత్తపల్లి గ్రామంలోని శ్రీ వినాయక యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను యూత్ సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.అనంతరం భక్తులకు యూత్ సభ్యులు మరియు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇది ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని చాటుతున్నాయని పేర్కొన్నారు. ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మండపాల నిర్వాహకులు, డాక్టర్ కుమ్మరి రామ్మూర్తి,బారాజు ఉపేందర్, పాక అనిల్ కుమార్, తంగళ్ళపల్లి కిరణ్ చారి, కుమ్మనబోయిన సంపత్, సింగిటపు రమేష్, కుమ్మరి లక్ష్మణ్, వెల్మ బీరన్న, కొమ్మనబోయిన వెంకన్న, తుప్పతూరి శోభన్ బాబు, ప్రశాంత్, రాము, రిషికేష్, వశీకర్, బన్నీ, రతన్, వర్షిత్ వీక్షిత్,ప్రజాప్రతినిధులు, భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఏన్కూర్ గురుకులంలో వైద్య శిబిరం

**- విద్యార్థులు పరిశుభ్రత, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి: డాక్టర్ బాలకృష్ణ**



**తొలి అక్షరం/ఏన్కూర్ సెప్టెంబర్ 18:** తెలంగాణ గురుకుల బాలుర పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు వైద్య శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ ఆధ్వర్యంలోని వైద్య బృందం విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి అవసరమైన చికిత్స, సూచనలు అందించింది.విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడంతో పాటు తగినంత నీరు తాగాలని డాక్టర్ బాలకృష్ణ సూచించారు. అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే ఉపాధ్యాయులకు తెలియజేసి వైద్యులను సంప్రదించాలని, ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దని ఆయన సూచించారు.కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గురుకుల సిబ్బంది పాల్గొన్నారు.

# శిలాఫలకాలు తొలగిస్తే చరిత్ర మారదు

**• గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని శిలాఫలకాలు తొలగించి చెరపలేరు • ప్రజల కోసం చేసిన అభివృద్ధి పనులే బీఆర్ఎస్ పాలనకు శాశ్వత గుర్తింపు: ఎండీ కలీం**






**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ సెప్టెంబర్ 18:** హైదరాబాద్: గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజల కోసం చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలను తొలగించినంత మాత్రాన ఆ అభివృద్ధి చరిత్ర నుంచి చెరిగిపోదని హైదర్ నగర్ బీఆర్ఎస్ 123 డివిజన్ సీనియర్ నాయకుడు ఎండీ కలీం అన్నారు.శిలాఫలకాలు తొలగిస్తే గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ప్రజలకు గుర్తుండదని భావించడం పెద్ద భ్రమ అని ఆయన అన్నారు. ప్రజలకు అందించిన మౌలిక సదుపాయాలు, నిర్మించిన రోడ్లు, చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజల కళ్లముందే ఉన్నాయని పేర్కొన్నారు."శిలాఫలకాలను పెకలించేస్తే చరిత్రను తుడిచేయగలమని అనుకోవడం పొరపాటు. శిలాఫలకం ఒక రాయి మాత్రమే.. కానీ ప్రజల కోసం చేసిన అభివృద్ధి శాశ్వతమైన గుర్తింపు. శిలాఫలకాలు తొలగించినా ప్రజల జ్ఞాపకాల నుంచి బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని చెరిపివేయలేరు" అని ఎండీ కలీం అన్నారు.

# నిజాంపేట్‌లో అచేట్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**• 24వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఘనంగా అన్నప్రసాద వితరణ**

**• భక్తిశ్రద్ధలతో నిర్వహణకు ఏర్పాట్లు**

**• భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకుల పిలుపు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ సెప్టెంబర్ 18:** నిజాంపేట్: అచేట్స్ యూత్ ఆధ్వర్యంలో 24వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి నిజాంపేట్ బస్ స్టాప్ సమీపంలోని హనుమాన్ ఆలయం పక్కన అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించి బప్పా గణపయ్య ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసామని తెలిపారు.

# విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ

**గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా సంస్థ సామాజిక బాధ్యత... నిధులతో సైకిళ్ల అందజేత**

**జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్ నాయక్ చేతుల మీదుగా పంపిణీ**



**తొలి అక్షరం/ఇనుగుర్తి సెప్టెంబర్ 18:** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలంలోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 9, 10వ తరగతి చదువుతున్న విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా సంస్థ సామాజిక బాధ్యత నిధుల సహకారంతో చేపట్టిన కార్యక్రమంలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్ నాయక్ పాల్గొని విద్యార్థినులకు సైకిళ్లు అందజేశారు. విద్యార్థినుల విద్యాభ్యాసానికి, పాఠశాలకు రాకపోకలకు సైకిళ్లు ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ ఐలయ్య కుటుంబాన్ని పరామర్శించిన పెద్దవంగర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రంగు మురళిగౌడ్



**తొలి అక్షరం/పాలకుర్తి సెప్టెంబర్ 18:** పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి తెలంగాణ రాష్ట్ర టి పి సీసీ ఉపాధ్యక్షురాలు హన్మాండ్లు ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు గంట్లకుంట్ల గ్రామంలో ఇటీవల కాలములో అనారోగ్యం తో మరణించిన రిపోర్టర్ చింతల ఐలయ్య కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబాన్నికి అన్నిరకాల ప్రభుత్వ సేవలు అందిస్తామన్నారు మండలం లోని ఒక్క జర్నలిస్ట్ మరణించడం వారి కుటుంబాన్నికి తీరని లోటు అన్నారు ఈ కార్యక్రమం లొ మండల కాంగ్రెస్ పార్టీ . యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బిసు హరికృష్ణ గౌడ్ . మండల ఉపాధ్యక్షుడు దాసరి శ్రీనివాస్.మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్. పాడిశెట్టి సైదులు.మోహన్ రావు జాటోత్ వెంకన్న. తదితరులు పాల్గొన్నారు

# లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- రాంనగర్, వినాయక నగర్, వెంకటరమణ కాలనీల సందర్శన
- వరద నీరు సాఫీగా వెళ్లేందుకు వ్యక్తిగత సిబ్బందితో చెట్లు, మట్టి, చెత్తాచెదారం తొలగింపు
- 13వ వార్డు కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ కుమార్



**తొలి అక్షరం/చౌటుప్పల్. సెప్టెంబర్ 18:** భారీ వర్షాల కురిసే అవకాశం ఉన్నందున 13వ వార్డులోని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమంతంగా ఉండాలని వార్డు కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ కుమార్ సూచించారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం భారీ వర్షం కురిసిన నేపథ్యంలో వార్డును కలియతిరిగారు. వార్డులోని లోతట్టు ప్రాంతాలైన రాంనగర్, వినాయక నగర్, జయ భూమి వెంచర్, వెంకటరమణ కాలనీలలోని పరిస్థితిని పరిశీలించారు. ఆయా కాలనీలలో వర్షానికి వరద నీరు నిలవడంతో, వ్యక్తిగత సిబ్బందితో వరద నీరు సాఫీగా వెళ్లేందుకు చర్యలు చేపట్టారు. అడ్డుగా ఉన్న చెట్లు, మట్టి కుప్పలు, చెత్తాచెదారంను తొలగింపజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ కుమర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలకు సిద్ధంగా ఉన్నామన్నారు. వార్డు ప్రజలు భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటానని, వరద నీటితో ఎలాంటి ఇబ్బందులు ఎదురైన ఏ సమయంలోనైనా తనును సంప్రదించవచ్చన్నారు.

# యువతలో హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కల్పించాలి...

**హెచ్ఐవి రహిత జిల్లాగా ఖమ్మం ను తీర్చిదిద్దాలి**

**ఎస్ఆర్&బిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఎయిడ్స్ అవగాహన బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**






**తొలి అక్షరం/ఖమ్మం, జిల్లా ప్రతినిధి సెప్టెంబర్- 18:** ఖమ్మం జిల్లాను హెచ్ఐవి, ఎయిడ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మంలోని ఎస్ఆర్&బిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఎయిడ్స్ అవగాహన బైక్ ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఎస్ఆర్&బిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ పాత బస్టాండ్ వరకు కొనసాగింది. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, లింక్ వర్కర్లు తదితరులు హెచ్ఐవి, ఎయిడ్స్ నివారణ, నియంత్రణ, ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన సందేశాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, హెచ్ఐవి వ్యాప్తిని అరికట్టేందుకు ముందస్తు అవగాహన, జాగ్రత్తలు, బాధ్యతాయుతమైన ఆరోగ్య అలవాట్లు ఎంతో కీలకమని అన్నారు. ముఖ్యంగా యువతలో ఎయిడ్స్ పై శాస్త్రీయమైన అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎయిడ్స్ తో జీవిస్తున్న వ్యక్తుల పట్ల వివక్ష చూపకుండా, వారికి సామాజిక మద్దతు అందించేలా ప్రజల్లో చైతన్యం కల్పించాలని సూచించారు.జిల్లావ్యాప్తంగా హెచ్ఐవి నివారణ, నియంత్రణ కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేయాలని, ముఖ్యంగా యువత, విద్యార్థులు, అధిక ప్రమాదానికి లోనయ్యే వర్గాల్లో అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఎచ్ఐవి ఎలా వ్యాప్తి చెందుతుంది, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వ్యాధి నిర్ధారణ, చికిత్స, అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆరోగ్య సేవలపై ప్రజలకు సరైన సమాచారాన్ని చేరవేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.జానపద కళాబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన కళాజాతా సాంస్కృతిక ప్రదర్శనలు, సంప్రదాయ కథన విధానం 'పల్లె సుద్దులు' ద్వారా ఎయిడ్స్ వ్యాప్తి, నివారణ, చికిత్స మరియు వివక్ష నిర్మూలనపై యువత, ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డియంహెచ్ఓ డా. రామారావు, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వేణు మాధవ్, అదనపు జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి (ఎయిడ్స్ & లెప్రసి) డాక్టర్ ఎల్. ప్రవీణ, ఎస్ఆర్&బిజిఎన్ఆర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ జాకీరుల్లా, ఆర్ఆర్సీ కోఆర్డినేటర్ డాక్టర్ బి. చెంచు రత్నయ్య, ఐక్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. సునంద, జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ విభాగం అధికారులు, సిబ్బంది, కె.సి. పుల్లయ్య స్వచ్ఛంద సేవా సిబ్బంది, జనవాణి స్వచ్ఛంద సేవా సిబ్బంది, లింక్ వర్కర్స్ స్వచ్ఛంద సేవా సిబ్బంది, ఎ. శంకర్, అప్సా ప్రెసిడెంట్, డిగ్రీ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అరికాయలపాడులో ఘనంగా వినాయక చవితి వేడుకలు

- వినాయక స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు వాసిరెడ్డి నాగేశ్వరరావు దంపతులు భక్తులకు ప్రసాదాల పంపిణీ



**తొలి అక్షరం /ఏన్కూర్ సెప్టెంబర్ 18:** ఏన్కూర్ మండలం అరికాయలపాడు గ్రామంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక స్వామి విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకుడు వాసిరెడ్డి నాగేశ్వరరావు దంపతులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించిన దంపతులు కొబ్బరికాయలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. వినాయక చవితి సందర్భంగా గ్రామంలో భక్తుల సందడి నెలకొనడంతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా వాసిరెడ్డి నాగేశ్వరరావు దంపతులు మాట్లాడుతూ.. వినాయక స్వామి ఆశీస్సులతో అరికాయలపాడు గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ఆకాంక్షించారు.వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని, స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, భక్తులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులు,నవజాత శిశువుల కోసం ప్రత్యేక వైద్య శిబిరం!

**హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ వైద్యులు డాక్టర్ జి.ప్రవీణ్ కుమార్,డాక్టర్ శతాబ్ది గిరి**

**వరంగల్,హనుమకొండ పరిసర ప్రాంతాల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి**




**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** వరంగల్ ఉమ్మడి జిల్లా చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు,ముఖ్యంగా చిన్న పిల్లల తల్లిదండ్రుల కోసం ఒక అద్భుతమైన అవకాశం అందుబాటులోకి వచ్చిందని హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్ వైద్యులు జి.ప్రవీణ్ కుమార్,కన్సల్టెంట్నియోనాటాలజిస్ట్,డాక్టర్ శతాబ్ది గిరి కార్డియాలజిస్ట్ తెలిపారు.నవజాత శిశువులు,చిన్నారుల ఆరోగ్య సమస్యల నివారణార్థం ప్రత్యేక వైద్య నిపుణుల సేవలను అందించనున్నట్లు వారు వెల్లడించారు.ఈ మేరకు హనుమకొండలోని యశోద క్లినిక్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వివరించారు.ఈ వైద్య శిబిరంలో హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్‌కు చెందిన ప్రముఖ వైద్య నిపుణులు పాల్గొని వైద్య సలహాలు,సంప్రదింపులు అందించనున్నారు.ప్రతి నెల మూడవ గురువారం రోజున హనుమకొండ లో హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ వైద్యులు కన్సల్టెంట్ నియోనాటాలజిస్ట్, జి.ప్రవీణ్ కుమార్,కన్సల్టెంట్ పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్,డాక్టర్ శతాబ్ది గిరి వైద్యులు అందుబాటులో ఉంటారు.వివరాలకు ఈ క్రింది సెల్ నెంబర్లను 9618328673, 9247565105 సంప్రదించాలని తెలిపారు. నవజాత శిశువుల సమస్యలు,నెలలు నిండకుండా పుట్టడం (ప్రీమెచ్యూరిటీ),పుట్టుకతో వచ్చే శ్వాసకోశ సమస్యలు,తక్కువ బరువుతో జన్మించిన శిశువుల సంరక్షణపై ప్రత్యేక వైద్య సలహాలు,పిల్లల గుండె సంబంధిత సమస్యలు,చిన్నారుల్లో పుట్టుకతో వచ్చే గుండె లోపాలు,ఇతర కార్డియాక్ సమస్యల నిర్ధారణ,నిపుణులైన కార్డియాలజిస్ట్ చేత వైద్య సేవలు పొందవచ్చునని వారు తెలిపారు.వరంగల్, హనుమకొండ పరిసర ప్రాంతాల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని, తమ పిల్లల ఆరోగ్య భద్రతకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు కోరారు.ఈ విలేకరుల సమావేశంలో హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ సిబ్బంది వికె రెడ్డి,చంద్రకాంత్, మహేష్,విజయ్,అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులతో వేధిస్తున్నారు....

- బాధితుల ఆవేదన




**తొలి అక్షరం/ఖమ్మం, జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18:** అక్రమ కేసులతో కూసుమంచి ఎస్ఐ వేధిస్తున్నారని కూసుమంచి మండలం, కేసవాపురం గ్రామానికి చెందిన మందపల్లి శ్రీనివాసరావు, రజనీ, మందపల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు . ఖమ్మం లోని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు వేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన పోటు ప్రదీప్, పోటు తిరుమలరావు అనే ఇద్దరు వ్యక్తులు రాళ్ళు, కర్రలతో తమ భూమిలోకి వచ్చి గొడవ చేసారని, వారిపై పోలీసులకు పిర్యాదు పట్టించుకోలేదని తెలిపారు. పైగా తామే దాడి చేశామంటూ అసత్య ఆరోపణలు చేస్తూ ప్రదీప్, తిరుమలరావు మాపై కూసుమంచి పోలీసులకు ఫి ర్యాదు చేశారని తెలిపారు . ఘటనపై తా ము ఉన్నతాధికారులైన డీజీపీకి 03.11.2025 న ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు.ఈ విషయం తెలిసి, కక్ష సాధింపు చర్యగా కూసుమంచి ఎస్సై తమపై అక్రమ సెక్షన్లతో కేసు నమోదు చేసారని, ఇటీవల కోర్టు నుంచి ఈ కేసు గురించి ఛార్జిషీట్ వచ్చిందంటూ తమను స్టేషన్ పిలిపించారని ఆవేదన వ్యక్తం చేశారు. తహశిల్దార్, సర్వేయర్ గ్రామానికి వచ్చి విచారణ చేసి, తమకు వ్యతిరేకంగా, ప్రదీప్ కు అనుకూలంగా రిపోర్ట్ ఇచ్చారని ఆరోపించారు. అబద్ధపు సంఖ్యలతో, ఎస్సారెస్పీ కాలువ ఉన్న భూమిని మట్టి రోడ్డుగా మాత్రమే చూపుతూ అధికారులు తప్పుడు నివేదికలు తయారు చేశారనీ ఆరోపించారు. మాకు జరిగిన ఈ అన్యాయంపై సమగ్ర విచారణ జరిపి, అక్రమ కేసులను తొలగించి న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు.

# మంజూరై ఏళ్లు గడుస్తున్నా.. రోడ్డు, బ్రిడ్జి పనులకు మోక్షమెప్పుడో?

**తారాసింగ్ భావిఆలేరు రహదారి అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలి**

**ఆర్టీసీ బస్సు సర్వీసు పునరుద్ధరించాలని వరిపల్లి అనిల్‌కుమార్ వినతి**



**తొలి అక్షరం/నెల్లికుదురు సెప్టెంబర్ 18:** నెల్లికుదురు మండల కేంద్రంలో మంజూరైన పనులు కార్యరూపం దాల్చకపోవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ బీఆర్ఎస్ జిల్లా యువ నాయకుడు వరిపల్లి అనిల్‌కుమార్ ఆర్అండ్‌బీ అధికారులను కోరారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన తారాసింగ్ భావిఆలేరు స్టేజి వరకు 9.4 కిలోమీటర్ల రోడ్డు అభివృద్ధి పనులతోపాటు తారాసింగ్ భావిరాజులకొత్తపల్లి మధ్య రొడ్డం వద్ద నిర్మించాల్సిన బ్రిడ్జి పనులను తక్షణమే ప్రారంభించాలని కోరుతూ మహబూబాబాద్ ఆర్అండ్‌బీ ఈఈని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ,మంజూరై ఉన్నప్పటికీ రోడ్డు, బ్రిడ్జి పనులు ప్రారంభం కాకపోవడంతో తారాసింగ్ భావి, రాజులకొత్తపల్లి, చిన్నముప్పారం, ఆలేరు, నారాయణపురం తదితర గ్రామాలు, తండాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. 9.4 కిలోమీటర్ల మేర రహదారి పూర్తిగా గుంతలమయంగా మారడంతో వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా తయారవుతోందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను తరలించడంతోపాటు విద్యార్థులు, మహిళలు, రైతులు, ద్విచక్ర వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఒకప్పుడు మహబూబాబాద్ నుంచి ఆలేరు మీదుగా రాజులకొత్తపల్లి వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉండేదని, రహదారి అధ్వానంగా మారడంతో బస్సు సర్వీసు నిలిచిపోయిందని అనిల్‌కుమార్ తెలిపారు. దీంతో మారుమూల గ్రామాలు, తండాల ప్రజలకు ప్రజా రవాణా సౌకర్యం దూరమైందన్నారు. రోడ్డు, బ్రిడ్జి నిర్మాణం పూర్తయితేనే ఈ ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యంమెరుగుపడటంతోపాటు విద్య, వైద్యం, వ్యవసాయం, వ్యాపార అవసరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఇప్పటికే మంజూరైన పనులను మరింత జాప్యం చేయకుండా వెంటనే ప్రారంభించాలని అనిల్‌కుమార్ కోరారు. దీనిపై ఆర్అండ్‌బీ ఈఈ సానుకూలంగా స్పందించి నెల రోజుల్లో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు పనులు ప్రారంభించి, నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అనిల్‌కుమార్ కోరారు.

# కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో ఘనంగా "అలమ్నై

### 1982-86 మూడవ బ్యాచ్ రూబీ రీయూనియన్ సంబురాలు

### ముఖ్య అతిథిగా ఫార్మర్ రాజ్యసభ యం పి,చైర్మన్,కిట్స్ వరంగల్,కెప్టెన్ వి.లక్ష్మీకాంత రావు




**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** మాణిక్య సంవత్సర ప్రారంభోత్సవ వేడుకలో కిట్స్ వరంగల్ పూర్వ విద్యార్థులు కిట్స్ వరంగల్ యొక్క సీనియర్ ప్రొఫెసర్ లను శాలువా,మెమెంటో లతో ఘనంగా సత్కరించారుముఖ్య అతిథిగా,ఫార్మర్ రాజ్యసభ యం పి,చైర్మన్,కిట్స్ వరంగల్,కెప్టెన్ వి.లక్ష్మీకాంత రావు పాల్గొనగా,కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ & సైన్స్,వరంగల్ అలమ్నై అసోసియేషన్ ( కిట్స్‌వా-కిట్స్ వరంగల్ పూర్వ విద్యార్థుల సంఘం) వారు " 1982-86 మూడవ బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థుల రూబీ రీయూనియన్ (40 సంవత్సరాలు)" ఘనంగా నిర్వహించబడిందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంని ముఖ్య అతిథి,ఫార్మర్ రాజ్యసభ యం పి,చైర్మన్,కిట్స్ వరంగల్,కెప్టెన్ వి.లక్ష్మీకాంత రావు,ప్రత్యేక అతిథి (1986 బ్యాచ్ పూర్వ విద్యార్థి,ఐఐఐటి ఢిల్లీ మాజీ డైరెక్టర్,బిట్స్ పిలానీ గ్రూప్ వైస్ ఛాన్సలర్) ప్రొఫెసర్ వి.రామగోపాల్ రావు,ఉపాధ్యాయులు,ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి కలిసి జ్యోతి ప్రజ్వలన చేయడం ద్వారా ప్రారంభించారు.ఈ సందర్భంగా రూబీ జూబ్లీ వేడుకల సందర్భంగా,ప్రత్యేక అతిథిగా విచ్చేసిన ఐ ఐ ఐ టి ఢిల్లీ మాజీ డైరెక్టర్ & బిట్స్ పిలానీ గ్రూప్ వైస్ ఛాన్సలర్,ప్రొఫెసర్ వి.రామగోపాల్ రావు,ఈ వృత్తి విద్యా సంస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే బలమైన పూర్వ విద్యార్థుల బృందాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు.ఈ పూర్వ విద్యార్థులు నిరుపేద విద్యార్థుల ప్రయోజనం కోసం ఒక ఎండోమెంట్ ఫండ్‌ను ఏర్పాటు చేస్తారు.వారు ఉన్నత స్థాయి నుండి కింది స్థాయి వరకు స్నేహపూర్వకంగా, మంచి సంబంధాలను కొనసాగిస్తూ,భవిష్యత్ తరాల ఎదుగుదలకు,ప్రయోజనానికి గణనీయంగా దోహదపడే ఒక పటిష్టమైన ప్రపంచవ్యాప్త నెట్‌వర్క్‌ను ఏర్పరుస్తారు.ఇటువంటి ఐక్యత,సహకారం సంస్థ అందించిన బలమైన విలువలను ప్రతిబింబిస్తాయని ఆయన నొక్కి చెప్పారు.నిజాయితీ,వృత్తి నైపుణ్యం,సామాజిక బాధ్యత ద్వారా కిట్స్ను్యా (వారసత్వాన్ని నిలబెట్టాలని విద్యార్థులను,పూర్వ విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి,ఫార్మర్ రాజ్యసభ యం పి,చైర్మన్,కిట్స్ వరంగల్,కెప్టెన్ వి.లక్ష్మీకాంత రావు మాట్లాడుతూ,రూబీ జూబ్లీ వేడుకల సందర్భంగా అధ్యక్షోపన్యాసం చేశారు.తన ప్రసంగంలో,భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న వర్ధమాన పోకడలు,ఆవిష్కరణలకు విద్యాసంస్థలు,విద్యార్థులు అనుగుణంగా ఉండాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతూ,సాంకేతిక పరిజ్ఞానంలోని తాజా పరిణామాలపై ఆయన విలువైన అంతర్దృష్టులను పంచుకున్నారు.విద్యార్థులు ఎల్లప్పుడూ తమ ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలని,స్థిరమైన,బలమైన సంబంధాల కోసం స్నేహాన్ని కొనసాగించాలని ఆయన సలహా ఇచ్చారు.ఈ రూబీ పునఃసమావేశాన్ని ఒక చిరస్మరణీయమైన మరియు స్ఫూర్తిదాయకమైన సందర్భంగా మార్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి మాట్లాడుతూ,మన గర్వించదగిన పూర్వ విద్యార్థులు,అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలపై సెమినార్లు,వర్క్‌షాప్‌లు నిర్వహించడం, ఇంటర్న్‌షిప్‌లు,స్టార్టప్‌ల కోసం పారిశ్రామిక సందర్శనలు, ప్రయోగ శాలలలో అత్యాధునిక పరికరాలను సమకూర్చడం,ఇంకా ముఖ్యంగా యూజీ,పీజీ విద్యార్థుల ప్రయోజనం కోసం క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లకు సంబంధించి శిక్షణా కార్యక్రమాలు,ఇంటర్న్‌షిప్‌లను ఏర్పాటు చేయడం ద్వారా ప్రస్తుత కిట్స్ వరంగల్ విద్యార్థుల బృందానికి తమ మద్దతును అందిస్తున్నారని హైలైట్ చేశారు.ఈ కార్యక్రమంలో యాజమాన్య సభ్యులు,కిట్స్ వరంగల్,కోశాధికారిపి.నారాయణ రెడ్డి,కిట్స్ వరంగల్ ఉపాధ్యక్షులు,కె.దేవిప్రసాద్,గంధం వెంకటయ్య నాయుడు (చీఫ్ ఇంజనీర్-నీటిపారుదల శాఖ),అమెరికాకు చెందిన పారిశ్రామికవేత్త మరియు ఈ బ్యాచ్ పూర్వ విద్యార్థి అయిన నాయుడు వెంకటేష్,&వెంకటకృష్ణ (అమెరికాకు చెందిన గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్ మరియు సీఈఓ) వంటి వారు,కిట్స్వా పూర్వ విద్యార్థుల వ్యవహారాలు&బాహ్య సంబంధాల శాఖ,సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి మరియు ఇన్‌చార్జ్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.శ్రీకాంత్,ఫ్యాకల్టీ ఇన్‌చార్జ్,అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఓ.ఆంజనేయులు,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.కోమల్ రెడ్డి,పరిపాలనా అధికారి ప్రొఫెసర్ పి.రమేష్ రెడ్డి,ప్రపంచవ్యాప్తంగా ఉన్న 120 మందికి పైగా పూర్వ విద్యార్థులు,పీఆర్ఓ డాక్టర్ డి.ప్రభాకరా చారి,పూర్వ విద్యార్థుల సంఘం (కిట్స్వా) సభ్యులు,విశ్రాంత అధ్యాపకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన గుండు సుధారాణి



**తొలి అక్షరం/ హన్మకొండ ప్రతినిధి:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేసిన గుండు సుధారాణి ఇటీవల కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (KUDA) చైర్పర్సన్ గా నియమించినందుకు గుండు సుధారాణి మర్యాదపూర్వకంగా కలిసి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేసినారు.కూడా చైర్పర్సన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా శుక్రవారం రోజున ఎనుముల రేవంత్ రెడ్డిని హైదరాబాదులోని అసెంబ్లీ లో గుండు సుధారాణి కలిసి ధన్యవాదాలు తెలియజేసి అనంతరం వరంగల్ తూర్పు నియోజకవర్గం అభివృద్ధి,వరంగల్ నగర అభివృద్ధి గురించి చర్చించినారు.

## జర్నలిస్టుల రైల్వే రాయితీ పాసులు పునరుద్ధరించాలి

### జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్‌కు ఇనుగుర్తి ప్రెస్‌క్లబ్ వినతి

### కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ



**తొలి అక్షరం/ఇనుగుర్తి సెప్టెంబర్ 18:** ఇనుగుర్తి: కేంద్ర ప్రభుత్వం నిలుపుదల చేసిన జర్నలిస్టుల రైల్వే రాయితీ పాసులను వెంటనే పునరుద్ధరించాలని కోరుతూ శుక్రవారం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్‌కు ఇనుగుర్తి మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జర్నలిస్టులు వినతిపత్రం అందజేశారు.జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు విధి నిర్వహణలో భాగంగా వివిధ ప్రాంతాలకు ప్రయాణించాల్సి ఉంటుందని, రైల్వే రాయితీ పాస్‌లు పునరుద్ధరించడం వల్ల జర్నలిస్టులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు వివరించారు.వినతిపై సానుకూలంగా స్పందించిన హుస్సేన్ నాయక్, జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్‌ల పునరుద్ధరణ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విఘ్నేశ్వర భక్త బృందం ఆధ్వర్యంలో మహా అన్నదానం

### విశ్వకర్మ జ్యువెలర్స్ అధినేత పరమేశ్వర చారి సహకారంతో ఘనంగా అన్నదాన కార్యక్రమం

### అన్నదానం మహా సేవ.. భక్తులకు సేవ చేసే అవకాశం ఎంతో అదృష్టం: పరమేశ్వర చారి



**తొలి అక్షరం/నరసింహుల పేట సెప్టెంబర్ 18:** నరసింహులపేట: మండల కేంద్రంలోని శ్రీ విఘ్నేశ్వర భక్త బృందం చౌరస్తా వద్ద శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ జ్యువెలర్స్ అధినేత పరమేశ్వర చారి అన్నదాన దాతగా వ్యవహరించి భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు.ఈ సందర్భంగా పరమేశ్వర చారి మాట్లాడుతూ.. ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం కంటే గొప్ప సేవ మరొకటి లేదని అన్నారు. శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులతో భక్తులకు అన్నదానం చేసే అవకాశం లభించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. భక్తి, సేవా భావంతో నిర్వహించే కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని పేర్కొన్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు పరమేశ్వర చారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో విజయవంతంగా సాగింది.

## నీర్నేములలో వినాయక మండపాలను దర్శించుకున్న కాంగ్రెస్ యువనేత వేముల విపుల్




**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 18:** రామన్నపేట మండలం నీర్నేముల గ్రామంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.గ్రామంలో జాతిరత్నం యూత్, ఛత్రపతి యూత్, యాదవ్ సంఘం, సాయిరాం యూత్, గల్లీ బాయ్స్ యూత్, ఫ్రెండ్స్ యూత్, ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద కాంగ్రెస్ పార్టీ యువనేత వేముల విపుల్ సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామం అభివృద్ధి చెందాలని స్వామివారిని వేడుకున్నారు.అనంతరం యూత్ సభ్యులను, నిర్వాహకులను అభినందించారు. ఆయన వెంట యూత్ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉడుతల సుక్కమ్మ మృతదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య







**తొలి అక్షరం/ రామన్నపేట సెప్టెంబర్ 18:** రామన్నపేట మండలం మునిపంపుల గ్రామానికి చెందిన ఉడతల శ్రీను తల్లి సుక్కమ్మ అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మునిపంపుల గ్రామానికి వెళ్లి మృతదేవానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం పల్లివాడ ఇంద్రపాలనగరం సర్పంచులు కంభంపాటి శ్రీనివాస్ గర్దాస్ విక్రమ్ మాజీ ఎంపీటీసీ సర్పంచులు గాదె పారిజాత దోగ్గిపర్తి జానకి రాములు రేఖ యాదయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు మామిళ్ల అశోక్ ఉప సర్పంచ్ తాళ్ల క్రాంతి కుమార్ నాయకులు బత్తుల వెంకన్న ఆవుల నరేందర్ మామిడి పాండు రెడ్డి మామిళ్ళ కుమార్ ఆవుల శ్రీధర్ వార్డు మెంబర్లు మేకల రాములు కోనూరు లక్ష్మమ్మ నాయకులు కాయ యాదయ్య గుండాల గణేష్ కూనూరు లింగస్వామి ఎడవెల్లి నరసింహా యాదయ్య వెంకన్న శంకర్ తదితరులు పాల్గొనడం జరిగింది



## వేముల విపుల్‌ను ఘనంగా సన్మానించిన తొలి అక్షరం రిపోర్టర్ నోముల శంకర్

**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 18:** రామన్నపేట మండలం నీర్నేముల గ్రామంలో వినాయక మండపాలను దర్శించుకునేందుకు వచ్చిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తనయుడు, కాంగ్రెస్ యువనేత వేముల విపుల్ ను తొలి అక్షరం రిపోర్టర్ నోముల శంకర్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సత్కరించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన వివిధ వినాయక మండపాల వద్ద కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఘనంగా డా. చీమ శ్రీనివాస్ రావు జన్మదిన వేడుకలు

- ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ ఉద్యమ నాయకులు



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 18:** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డా. చీమ శ్రీనివాస్ రావు జన్మదిన వేడుకలు రామన్నపేటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ నాయకులు వినాయకుడి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. డా. చీమ శ్రీనివాస్ రావు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని, భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు ఎస్కే చాంద్, బందెల రాములు, రెబ్బాస్ రాములు, నోముల శంకర్, బొడ్డుపల్లి లింగయ్య, డాక్టర్ నకిరేకల్ అశోక్, డాక్టర్ కొండ మల్లేశం గౌడ్, చోల్లేటి పాండురంగ చారి, లెంకల సత్యం, మర్రి పరమేష్, తెల్ల మోహన్, చిందం లింగయ్య, నక్క శంకరయ్య, గంగుల వెంకటరెడ్డి, బోయ సైదులు, ఆళ్ల హరికృష్ణ, నంగునూరు క్రాంతి, నంగునూరు విజయ్, గొలుసుల ప్రసాద్, ఆవుల నరేందర్, భీంపాక ఉమా, ఎండి ఇమామ్, గడ్డం యాదగిరి, కైరం కొండ సంతోష్, మద్దెగల నరసింహ, స్కైలాబ్, నారపాక అశోక్, రాచ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్ నియోజకవర్గంలో ఘనంగా వినాయక పూజా కార్యక్రమం





**తొలి అక్షరం/నకిరేకల్, సెప్టెంబర్ 18:**నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ద్రైద రవీందర్ ఇంటి సమీపంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ద్రైద రవీందర్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులందరికీ అల్పాహారాన్ని ఏర్పాటు చేసి, స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేటీఆర్ సవాల్‌ను రేవంత్‌రెడ్డి స్వీకరించాలి

**మాజీ తొర్రూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కసరబోయిన విజయ్ యాదవ్ డిమాండ్**

**రూ.లక్ష కోట్ల భూములంటున్న సీఎం.. ఆధారాలు బయటపెట్టాలి**

**"కేటీఆర్ ఇచ్చిన బంపర్ ఆఫర్‌ను స్వీకరించి ప్రజలకు సమాధానం చెప్పాలి"**



**తొలి అక్షరం/ఇనుగుర్తి సెప్టెంబర్ 18:** ఇనుగుర్తి: సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ ఇచ్చిన సవాల్‌ను వెంటనే స్వీకరించాలని ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామానికి చెందిన మాజీ తొర్రూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కసరబోయిన విజయ్ యాదవ్ డిమాండ్ చేశారు. ఇనుగుర్తి మండల కేంద్రంలో శు క్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ కుటుంబానికి రూ.లక్ష కోట్ల విలువైన భూములు ఉన్నాయంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ఆరోపణలకు కేటీఆర్ దీటుగా స్పందించారని అన్నారు. రూ.లక్ష కోట్ల విలువైన ఆస్తులు తమ కుటుంబానికి ఉన్నాయని నిరూపిస్తే వాటిని రాసిచ్చేందుకు సిద్ధమని, అదే మొత్తాన్ని తెలంగాణలోని పేద ప్రజల ఖాతాల్లో వేయడానికి సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారా అని కేటీఆర్ సవాల్ చేశారని విజయ్ యాదవ్ తెలిపారు. కేటీఆర్ ఇచ్చిన ఈ బంపర్ ఆఫర్‌ను సీఎం స్వీకరించి ప్రజల ముందు తన వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఆరోపణలు చేస్తున్నప్పుడు వాటికి ఆధారాలు కూడా చూపాలని విజయ్ యాదవ్ అన్నారు. కేటీఆర్ విసిరిన సవాల్‌కు సమాధానం చెప్పకుండా కొత్త ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఆరోపణలు చేయకుండా వాస్తవాలను ప్రజల ముందుంచాలని కోరారు.

# ఘనంగా డాక్టర్ చీమ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు




**తొలి అక్షరం :వలిగొండ సెప్టెంబర్ 18:** ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మారగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా గౌరవాధ్యక్షుడు కళ్లెం లక్ష్మారెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమకారుల ఆకాంక్షల కొరకు నిరంతరం పోరాడుతున్న డాక్టర్ చీమ శ్రీనివాస్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారులు బొడిగే సుదర్శన్, చిలుగూరి సత్తిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఐటిపాముల పుష్ప,కళాకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మల్లం వెంకటేశం, ఫోరం జిల్లా కార్యదర్శి కదిరేని స్వామి, కొండూరు సత్తయ్య, పల్లెర్ల రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండలో గణనాథుని వద్ద అన్నదాన కార్యక్రమం

- **ఐటిపాముల నిర్మల స్మారకంగా.**
- **భర్త అట్టిపాముల రాజు కుమారుడు ఐటిపాముల అరుణ్.**
- **జై భవాని యూత్ అసోసియేషన్ వలిగొండ.**

**తొలి అక్షరం :వలిగొండ, సెప్టెంబర్ 18:** తన తల్లి గారైన ఐటిపాముల నిర్మాణ చనిపోయిన ఆమె స్మారకంగా, తనవంతుగా గుర్తుగా అన్నదాన కార్యక్రమం చేశారు, కమిటీ సభ్యులు ప్రజలు భక్తులు అధికలో అధిక సంఖ్యలో వచ్చి దిగ్విజయం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.



# భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**- ముత్యాలమ్మ గుడి వాటర్ ట్యాంక్ వద్ద యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు**



**తొలి అక్షరం/కొణిజర్ల సెప్టెంబర్ 18:** గుబ్బగుర్తి గ్రామంలోని ముత్యాలమ్మ గుడి వాటర్ ట్యాంక్ వద్ద యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులు ప్రత్యేక మాలధారణ చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించారు. కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, యువత, గ్రామస్థులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు

# తూర్పు తండాలో పోలీస్ కార్డెన్ సెర్చ్





**తొలి అక్షరం/దంతాలపల్లి సెప్టెంబర్ 18:** తూర్పు తండ గ్రామంలో తొర్రూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గణేష్ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో నరసింహుల పేట దంతాలపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు ఈ సందర్భంగా సిఐ గణేష్ మాట్లాడుతూ ఈ కార్డెన్ సెర్చ్ ప్రోగ్రాం తూర్పు తండాలో నిర్వహించగా ముగ్గురు వ్యక్తుల నుండి సుమారు 350 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి ఒక ఎనిమిది లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకోవడం జరిగింది అలాగే సుమారు 25 ద్విచక్ర వాహనాలను తనిఖీ చేసి సంబంధిత ఓనర్ కు అప్పగించడం జరిగింది గ్రామంలో ఎలాంటి ఆ సాంఘిక కార్యక్రమాలు చేపట్టిన చట్టాన్ని విరుద్ధమైన వ్యవహారాలు చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు గ్రామీణ ప్రాంత ప్రజలు గుడుంబా గంజాయి లాంటి మార్గంగా ద్రవాలను బారిన పడకుండా యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ సమాజం పట్ల కుటుంబం పట్ల క్రమశిక్షణతో మెలగాలని ఆయన సూచించారు ఎవరైనా అక్రమం బెల్లం గాని గుడుంబా గాని తయారు చేసినట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సిఐ గ్రామ ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో దంతాలపల్లి ఎస్సై రవికుమార్ నరసింహుల పేట ఎస్సై బానోత్ వెంకన్న పోలీస్ సిబ్బంది తూర్పు తండా సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు తండా ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మోత్కూలగూడలో గ్రామపంచాయతీ శిలాఫలకం కూల్చివేత

- **శిలాఫలకం ధ్వంసంపై గ్రామస్తుల ఆగ్రహం**
- **శిలాఫలకం కూల్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 18:** నందిగామ మండలం మోత్కూలగూడ గ్రామంలో గ్రామపంచాయతీకి సంబంధించిన శిలాఫలకాన్ని గుర్తుతెలియని వ్యక్తులు కూల్చివేయడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలను గుర్తుచేసే శిలాఫలకాన్ని ధ్వంసం చేయడం సరికాదని వారు పేర్కొన్నారు. ఈ ఘటనకు పాల్పడిన వారిని వెంటనే గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు. గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని వారు విజ్ఞప్తి చేశారు. శిలాఫలకం కూల్చివేతకు గల కారణాలపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



# మోత్కులగూడలో బీఆర్ఎస్ శిలాఫలకం ధ్వంసం

**శిలాఫలకం ధ్వంసంపై గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహేష్ ఆగ్రహం**

**దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలి**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్18:** నందిగామ మండలం మోత్కులగూడ గ్రామంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన శిలాఫలకాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బిర్ల మహేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో విమర్శలు, ఆరోపణలు సహజమేనని, అయితే రాత్రి సమయాల్లో దొంగచాటుగా శిలాఫలకాలను ధ్వంసం చేయడం సరికాదన్నారు. అభివృద్ధిని ఓర్వలేక ఈ ఘటనకు పాల్పడ్డారా, లేక ఆకతాయితనమా అనేది పోలీసులు విచారణలో తేల్చాలని కోరారు. రాజకీయంగా ఎదుర్కొనే దమ్ముంటే ప్రజల ముందుకు వచ్చి అభివృద్ధి పనులపై పోటీ పడాలని మహేష్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులకు శిలాఫలకం గుర్తుగా ఉందన్నారు. ఇలాంటి చర్యలతో ప్రజాస్వామ్య రాజకీయాలకు విఘాతం కలుగుతుందని పేర్కొన్నారు. ఘటనకు పాల్పడిన వారిని గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను బిర్ల మహేష్ డిమాండ్ చేశారు.

## శిలాఫలకం పేరుతో రాజకీయ రాద్ధాంతం సరికాదు: మోత్కూల గూడ గ్రామ కాంగ్రెస్రా పార్టీ అధ్యక్షులు జెట్ట రాజు

**- ఆధారాలుంటే పోలీసులకు ఇవ్వండి.. ఆరోపణలు మానండి: జెట్ట రాజు**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 18:** నందిగామ మండలం మోత్కులగూడలో శిలాఫలకం ధ్వంసం ఘటనను అడ్డుపెట్టుకుని బీఆర్ఎస్ నాయకులు రాజకీయ రాద్ధాంతం చేయడం సరికాదని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్ట రాజు అన్నారు. శిలాఫలకాన్ని ఎవరు ధ్వంసం చేశారో పోలీసుల దర్యాప్తులో తేల్చాలని, ఆధారాలు ఉంటే పోలీసులకు అందించాలని సూచించారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తూ గ్రామంలో రాజకీయ ఉద్రిక్తతలు సృష్టించడం ఎందుకని ప్రశ్నించారు. అభివృద్ధికి గుర్తుగా శిలాఫలకాలు చూపించడం కాకుండా ప్రజలకు కనిపించే అభివృద్ధి చూపించాలని అన్నారు. గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ, మౌలిక వసతుల సమస్యలపై బీఆర్ఎస్ నాయకులు మాట్లాడాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం హయాంలో రూ.1.71 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ జరిగినట్లు తెలిపారు. శిలాఫలకాలపై రాజకీయాలు కాకుండా ప్రజా సమస్యలపై పోరాడాలని కోరారు. ప్రశాంతంగా ఉన్న గ్రామ వాతావరణాన్ని రాజకీయ వివాదాలతో కలుషితం చేయవద్దని రాజు సూచించారు.

## ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభలకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు ఆహ్వానం

**తొలి అక్షరం/ఆళ్లగడ్డ :** జిల్లా కేంద్రమైన నంద్యాలలో ఈ నెల 20న ఆదివారం జరిగే ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభకు రావాలని శుక్రవారం ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వ గృహంలో శుక్రవారం ఆళ్లగడ్డ శాఖ అధ్యక్షులు కరణం శ్రీనివాసరావు, రాష్ట్ర సభ్యులు ముల్లా నిజాముద్దీన్, తాలూకా ట్రెజరర్ నాగరాజు లు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు కర పత్రం అందజేసి ఆహ్వానించారు.

# చేనేతకు చేయూత..నేతన్నకు బాసట

**- ఐపీఎస్ఓడబ్ల్యూఏ ఆధ్వర్యంలో ఘనంగా వస్త్ర ప్రదర్శన**

**- మసాబ్‌ట్యాంక్ మెస్‌లో కొలువుదీరిన చేనేత హంగులు**

**- థ్రెడ్స్ ఆఫ్ హోప్ కు విశేష స్పందన..రూ.13 లక్షల వ్యాపారం**








**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), సెప్టెంబర్18:** తెలంగాణ మగ్గం చప్పుడు తరతరాల సంస్కృతికి ప్రతీక.ఆ కళామతల్లికి ప్రాణం పోస్తూ నేతన్న కష్టానికి భరోసానిచ్చేందుకు ఐపీఎస్ అధికారుల సతీమణుల సంఘం (ఐపీఎస్ఓడబ్ల్యూఏ) గొప్ప సంకల్పంతో ముందడుగు వేసింది.సంప్రదాయ వస్త్రాలకు విస్తృత ప్రాచుర్యం కల్పించడమే లక్ష్యంగా థ్రెడ్స్ ఆఫ్ హోప్ వేర్ ఎవరీ థ్రెడ్ టెల్స్ ఎ స్టోరీ పేరిట మసాబ్‌ట్యాంక్‌లోని పోలీసు అధికారుల మెస్‌లో ఒక అద్భుతమైన చేనేత, హస్తకళల ప్రదర్శనను శోభాయమానంగా నిర్వహించింది. ఐపీఎస్ఓడబ్ల్యూఏ అధ్యక్షురాలు లలితా ఆనంద్, కార్యదర్శి రీతూ జైన్‌ల నేతృత్వంలో జరిగిన ఈ ప్రదర్శనలో మన తెలంగాణ ఘనమైన నేత కళతో పాటు దేశ నలుమూలల నుంచి వచ్చిన చేనేత ఉత్పత్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. **కన్నులవిందుగా సంప్రదాయ వెలుగులు:** తెలంగాణ నేత ప్రతిభకు నిలువుటద్దమైన పోచంపల్లి ఇక్కత్,నారాయణపేట చీరలు,గద్వాల పట్టులు, దుబ్బాక లినెన్‌పై రూపుదిద్దుకున్న హ్యాండ్ ఎంబ్రాయిడరీ మెరుపులు ప్రదర్శనలో ప్రత్యేక శోభను సంతరించుకున్నాయి.వీటితో పాటు జమ్దానీ, కలంకారీ, మంగళగిరి సంప్రదాయ వస్త్రాలు సందర్శకులను మంత్రముగ్ధులను చేశాయి.ఈ సందర్భంగా సంఘ అధ్యక్షురాలు లలితా ఆనంద్ మాట్లాడుతూ...మన దేశ సాంస్కృతిక వారసత్వంలో చేనేతకు ప్రత్యేక స్థానం ఉందన్నారు.కష్టపడి కళను కాపాడుతున్న నేత కార్మికులను,హస్తకళాకారులను నేరుగా వినియోగదారులతో అనుసంధానించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.ఇటువంటి వేదికల ద్వారా వారికి నూతన మార్కెట్ అవకాశాలు లభించి వారి కుటుంబాలకు ఆర్థిక కొండంత భరోసా లభిస్తుంది అని ఆకాంక్షించారు.అఖిల భారత సర్వీసుల అధికారుల కుటుంబాలు, ఇతర ఉన్నతాధికారులు, వారి సతీమణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి చేనేత కళాకారులకు ప్రోత్సాహాన్ని అందించారు.ఈ ప్రదర్శన ద్వారా సుమారు రూ.13 లక్షల మేర వ్యాపారం జరిగినట్లు నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. నేతన్నలకు ఆశాకిరణంగా మారిన ఈ ప్రయాణాన్ని ఇక్కడితో ఆపకుండా, భవిష్యత్తులోనూ మరిన్ని హస్తకళా రూపాలకు విపణి సౌకర్యం కల్పిస్తూ ఇటువంటి ప్రాధాన్య కార్యక్రమాలను కొనసాగిస్తామని ఐపీఎస్ఓడబ్ల్యూఏ ప్రతినిధులు స్పష్టం చేశారు.




# ఉమ్మడి పౌరస్మృతిపై బిజెపి ఉబలాటం

యూనిఫారం సివిల్ కోడ్ (యుసిసి) అంటే ఉమ్మడి పౌరస్మృతి. దీని ముఖ్య ఉద్దేశం 'అందరికీ ఒకే పౌరచట్టం'. ఇది రాజ్యాంగ నిర్మాతలు భవిష్యత్ తరాల ముందు ఉంచిన ఒక ఆదర్శ లక్ష్యం. దేశం లోని వివిధ వర్గాల ప్రజల మధ్య ఉన్న భిన్నాభిప్రాయాలు, ఆచారాలు, సంప్రదాయాలను సమన్వయం చేసి వారందరూ స్వచ్ఛందంగా ఒకే విధమైన చట్టాన్ని అంగీకరించేలా చేయడం చాలా పెద్ద ప్రయత్నమే కాకుండా కష్ట సాధ్యమని ఆనాటి రాజ్యాంగ నిర్మాతలకు ముందే తెలుసు. ఈ విషయంలో ఎన్‌డిఎ ప్రభుత్వం ఎంతవరకు సుసాధ్యం చేయగలుగుతుందో గమనించాల్సిందే. యుసిసిని కేవలం యాంత్రికంగా అమలు చేయడం కాకుండా, రాజ్యాంగ రక్షణలో ప్రతివ్యక్తికి న్యాయం జరిగేలా, సమాజం లోని ప్రతి వర్గాన్ని ఉత్తమమైన పౌర చట్టాల స్థాయికి తీసుకెళ్ల గలగాలి.మైనారిటీలను ఇతరులుగా లేదా పరాయి వారిగా భావించే పరిస్థితి రాకుండా అందరికీ వర్తించే ఉమ్మడి పౌర చట్టాన్ని అమలు లోకి తీసుకు రావాలి. దేశవ్యాప్తంగా ఈ చట్టాన్ని అమలు చేయాలని ఎన్‌డిఎ ప్రభుత్వానికి ఆసక్తిగా ఉంటే వివిధ వర్గాల ప్రజలు, మత పెద్దలు, పౌర సమాజ ప్రతినిధులు, పరిశ్రమల ప్రతినిధులు, మహిళా సంఘాల నాయకులతో విస్తృతంగా చర్చలు జరపాలి. తన లక్ష్యాలు, ఉద్దేశాల విషయంలో పారదర్శకంగా ఉండాలి. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ఏకాభిప్రాయానికి వచ్చేలా చేయగలిగితే బిజెపి దేశానికి ఒక మంచి సేవ చేసినట్టు అవుతుంది. అలా కాకుండా రాజకీయ కోణంలో వచ్చే ఎన్నికల్లో విజయం సాధించాలన్న తాపత్రయంతో ఎన్నికల ప్రచార నినాదంగా యుసిసిని వాడుకోరాదు.కానీ ఇప్పటివరకు ఎన్‌డిఎ ప్రభుత్వ చర్యలు గమనిస్తుంటే 2029 పార్లమెంట్ ఎన్నికలకు యుసిసి ప్రధాన ప్రచార అస్త్రంగా వినియోగించుకోనున్నట్టు బయటపడుతోంది. అయితే జాతీయ స్థాయిలో ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేయాలంటే రాజ్యాంగ సవరణ అవసరం. పార్లమెంట్‌లో ఎన్‌డిఎకు ఉన్న సంఖ్యాబలం దృష్ట్యా ఆ రాజ్యాంగ సవరణ చేపట్టడం సాధ్యం కాదు. అందుకనే తమ ప్రభుత్వ పాలనలో ఉన్న 21 రాష్ట్రాల్లోనే విడతల వారీగా ఈ కోడ్‌ను అమలు చేస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించడం.ఇప్పుడు దేశ వ్యాప్త చర్చకు తెరతీసినట్టయింది.యూనిఫారం సివిల్ కోడ్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయాలన్నది బిజెపి దీర్ఘకాలిక లక్షాల్లో ఒకటి. బిజెపి ఆవిర్భవించిన నాటి నుంచి యుసిసి అమలు విషయంలో తన విధానాన్ని స్పష్టంగా ప్రకటిస్తూ వచ్చింది. అయితే ఈ కోడ్ ఎలా ఉండాలి? దీని పూర్తి వివరాలు ఏమిటి? తదితర విషయాలను ఇప్పటివరకు బిజెపి వెల్లడించకపోవడం గమనించాల్సిన విషయం. తన కనుసన్నల్లో నడుస్తున్న 21 రాష్ట్రాల్లో యుసిసిని అమలు చేయడానికి బిజెపి సిద్ధమవుతున్నా దీని మిత్రపక్షాల నుంచి వ్యతిరేకత కనిపిస్తోంది. బీహార్ లోని నితీశ్ కుమార్ సారథ్యం లోని జనతాదళ్ (యునైటెడ్), యుసిసి భావనకు మద్దతు ఇచ్చినప్పటికీ, అమలుకు మాత్రం అంగీకరించడం లేదు. మరో మిత్రపక్షం ఆంధ్రప్రదేశ్ లోని తెలుగుదేశం ప్రభుత్వం కూడా యుసిసి ఆలోచనకు కట్టుబడి ఉన్నామని చెబుతూ దీనిపై మరింత చర్చ జరగాలని కోరుతోంది.ఈ రెండు మిత్రపక్షాల మద్దతు వల్లనే కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వం మనుగడ సాగిస్తోంది. అందువల్ల కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన సూచనకు ఇవి ఎలాంటి షరతులు లేకుండా వెంటనే మద్దతు ఇస్తాయని అనుకోవడం అంత సులభం కాదు. యుసిసి ప్రధాన లక్ష్యం 'సమానత్వం'. ఇది భారత రాజ్యాంగం హామీ ఇచ్చిన ప్రాథమిక హక్కు. అయితే రాజ్యాంగం లోని ఆర్టికల్ 44 న్యాయస్థానంతో నేరుగా అమలు చేయలేని 'ఆదేశిక సూత్రాల్లో' భాగంగా ఉంది. దేశం లోని విభిన్న మతాలు, సమాజాల కోసం చారిత్రకంగా ఏర్పడిన వివిధ వ్యక్తిగత చట్టాలు ఉన్నందున యుసిసి అమలు అనేక అంశాలతో ముడిపడి ఉంది. ఉత్తరాఖండ్ 2024లో యుసిసి చట్టాన్ని అమలులోకి తెచ్చింది. అది వివాహం, విడాకులు, వారసత్వం వంటి అంశాలను నియంత్రిస్తుంది. ఇక్కడ షెడ్యూల్డ్ తెగలకు రాజ్యాంగ పరంగా కొంత మినహాయింపు కల్పించారు. గుజరాత్, మధ్యప్రదేశ్, అసోం రాష్ట్రాలు కూడా ఇలాంటి చట్టాలను ఆమోదించాయి.రాజస్థాన్, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలు ఇలాంటి కోడ్‌లను రూపొందించే ప్రక్రియను ప్రారంభించాయి.వలస పాలన కాలం నుంచే యుసిసి తరహా పౌర చట్టాన్ని అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం గోవా మాత్రమే. రాజ్యాంగం లోని ఆర్టికల్ 25 ప్రతి వ్యక్తికి తన మతాన్ని స్వేచ్ఛగా ఆచరించే, ప్రచారం చేసే హక్కును కల్పిస్తుండగా యుసిసి దానికి విరుద్ధంగా ఉండవచ్చున్న అనుమానాలు బలంగా ఉన్నాయి. అలాగే దీన్ని అడ్డం పెట్టుకుని బిజెపి విభజన రాజకీయాలను పెంచుతుందన్న అనుమానాలు కూడా ఉన్నాయి. యుసిసి వల్ల కొన్ని ప్రాథమిక హక్కులు కోల్పోతామన్న ఆందోళన ప్రజల్లో కనిపిస్తోంది. 2022 23లో 22వ లా కమిషన్ యుసిసి అమలుపై ప్రజల, మత సంస్థల అభిప్రాయాలను కోరింది. ఆ కమిషన్ 2024లో ముగిసినా, తుది నివేదిక ఇవ్వలేకపోయింది. దేశంలో మతాలు, తెగలు, ప్రాంతాల మధ్య ఆచారాలు చాలా భిన్నంగా ఉన్నాయి. అలాంటి పరిస్థితుల్లో వ్యక్తిగత /మత స్వేచ్ఛను, సంప్రదాయ హక్కులను ఎలా కాపాడగలుగుతారన్న అంశం ప్రస్తుతం ముఖ్యమైన చర్చగా సాగుతోంది. ప్రస్తుతం దీనిపై బయటపడుతున్న ఆందోళన గమనిస్తుంటే యుసిసి అనే ప్రాథమిక సూత్రం గురించి కంటే దాన్ని అమలు చేయాలనుకునే ఉద్దేశం పైనే ఎక్కువగా ఉంది.

# పోలీసుశాఖలో పునర్వ్యవస్థీకరణ ఫలితాలు...రూ.90 కోట్లు ఆదా

**- తిరిగి విధుల్లోకి 376 మంది సిబ్బంది**

**- 103 వాహనాలు అందుబాటులోకి**

**- డిపార్ట్‌మెంట్‌లో మానవ వనరుల ఆడిట్, హేతుబద్ధీకరణ సత్ఫలితాలు**

**- అక్టోబరులో దక్షిణాది డీజీపీల ప్రాంతీయ సదస్సుకు ఆతిథ్యం**

**- రాష్ట్రవ్యాప్తంగా ఫిట్ కాప్ అమలుకు డీజీపీ సీవీ ఆనంద్ నిర్ణయం**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), సెప్టెంబరు 18:** తెలంగాణ పోలీసుశాఖలో చేపట్టిన పరిపాలనా సంస్కరణలు, వనరుల హేతుబద్ధీకరణ అద్భుత సత్ఫలితాలని స్తున్నాయి. సిబ్బంది పునర్వ్యవస్థీకరణ చర్యలతో ప్రభుత్వ ఖజానాకు ఏకంగా రూ.90 కోట్ల మేర భారీ ఆదా సమకూరిందని డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడిం చారు. శుక్రవారం డీజీపీ కార్యాలయంలో నిర్వహిం చిన స్టాఫ్ ఆఫీసర్ల ఉన్నతస్థాయి సమావేశంలో మానవ వనరుల ఆడిట్, రీఆర్గనైజేషన్‌పై ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ..గతంలో పదవీ విరమణ చేసిన అధికారుల వద్ద విధులు నిర్వహిస్తున్న 376 మంది పోలీసు సిబ్బందిని తిరిగి విధుల్లోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. వీరితోపాటు 20 బుల్లెట్‌ప్రూఫ్ వాహనాలు, 7 ఫార్చ్యూనర్లు, 18 ఇన్నోవా క్రిస్టాలు, 58 ఇతర నాలుగు చక్రాల వాహనాలతో సహా మొత్తం 103 వాహనాలను తిరిగి శాఖాపరమైన అవసరాలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. అలాగే గ్రేహౌండ్స్, ఆక్టోపస్ విభాగాల్లోని 573 మంది సిబ్బందికి చెల్లిస్తున్న 60 శాతం అదనపు అలవెన్సుల ఉపసంహరణ ద్వారా మరొక రూ.28.16 కోట్ల మేర వ్యయం తగ్గిందని వివరించారు. ఎస్ఐబీ, గ్రేహౌండ్స్ పునర్వ్యవస్థీకరణతో మిగిలిన అదనపు సిబ్బందిని ప్రాధాన్యతా విభాగాలకు మళ్లిస్తామన్నారు. అక్టోబరు నెలలో జరగనున్న దక్షిణాది రాష్ట్రాల డీజీపీల ప్రాంతీయ సదస్సుకు తెలంగాణ ఆతిథ్యమివ్వనుందని డీజీపీ తెలిపారు.సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల కట్టడి, వామపక్ష తీవ్రవాదం, వ్యవస్థీకృత నేరాలు, తీరప్రాంత భద్రతపై ఈ సదస్సులో సమగ్రంగా చర్చించనున్నట్లు పేర్కొన్నారు.సిబ్బంది ఆరోగ్యం, మానసిక సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా ఫిట్ కాప్ కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేయాలని డీజీపీ ఆదేశించారు.రక్తపరీక్షలు, థైరాయిడ్, మధుమేహం తదితర ఆరోగ్య సమస్యలను ప్రారంభంలోనే గుర్తించి తగిన వైద్యం అందిస్తామ న్నారు. ఆరోగ్యవంతమైన పోలీసులే సమర్థవంతమైన సేవలు అందించగలరని పునరుద్ఘాటించారు.1992, 1995, 1996 బ్యాచ్‌లకు చెందిన అధికారులకు అదనపు ఎస్పీలుగా పదోన్నతులు కల్పించే ప్రక్రియను వేగవంతం చేయాలని డీజీపీ స్పష్టం చేశారు.అలాగే హోంగార్డుల కొరత, పోలీసు నియామకాలు, బడ్జెట్, ఐపీఎస్ అధికారుల నూతన సంఘం ఏర్పాటుపై సమీక్షిం చారు.అక్టోబరు 21న నిర్వహించే అమరవీ రుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వారం రోజుల పాటు రక్తదాన శిబిరాలు, ఓపెన్‌హౌస్‌లు, డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ ప్లాటినం రికార్డ్స్ అవార్డుల ప్రదానం

**- ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సరెగా మ్యూజికల్ స్టూడియోలో వేడుకలు**

**- రొమాంటిక్ మెలోడీ సింగర్ డా.ఎన్.ఇందిరకు గోల్డ్ మెడల్,ప్రశంసాపత్రం**

**- మెగాస్టార్ చిరంజీవి జన్మదిన పురస్కరించుకుని సినీ సంగీత విభావరి**




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),సెప్టెంబర్18:** ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ (తెలంగాణ) ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ ప్లాటినం రికార్డ్స్ వారి సౌజన్యంతో శుక్రవారం హిమాయత్ నగర్‌లోని సరెగా మ్యూజికల్ స్టూడియోలో ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ ప్లాటినం రికార్డ్స్ -2026 అవార్డుల ప్రదానోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పద్య కవి లింగాల శ్రీనివాస్ రచించిన మన అమ్మ జ్ఞాపకాలు కావ్య సమీక్షతో పాటు,మెగాస్టార్ చిరంజీవి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సినీ సంగీత విభావరి ఆహూతులను విశేషంగా అలరించింది. **సుదీర్ఘ గానంతో రికార్డు సాధించిన డా. ఎన్. ఇందిర** తెలుగు, హిందీ భాషల్లో ప్రముఖ సినీ నేపథ్య గాయమణులు జానకి, శైలజ, సుశీల, చిత్ర ఆలపించిన 75 మధురమైన గీతాలను వరుసగా 7 గంటల పాటు 10 మంది నేపథ్య గాయకులతో కలిసి ఆలపించి, రొమాంటిక్ అండ్ మెలోడీ సింగర్ డా. ఎన్. ఇందిర ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ ప్లాటినం రికార్డ్స్ 2026 లో చోటు దక్కించుకున్నారు. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ రచయిత, వ్యాఖ్యాత డా. రామకృష్ణ చంద్రమౌళి (శోభన్ బాబు) చేతుల మీదుగా ఇందిరను స్వర్ణ పతకం, సర్టిఫికెట్, శాలువాతో ఘనంగా సన్మానించారు.డా. అలూరి విల్సన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ మా ఈసీ మెంబర్ డా. సీ.ఆర్. మాణిక్ ప్రత్యేక అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంత కళాకారులను గుర్తించి, వారిని పురస్కారాలతో గౌరవించడం సంస్థ విశిష్టతకు నిదర్శనమని కొనియాడారు. హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు సీనియర్ సూపరింటెండెంట్, తెలంగాణ విశ్వసాహితీ వేదిక మహిళా అధ్యక్షురాలు డా. పి.వి.పి. అంజనీ కుమారి, గాన సుధామణి డా. త్రినాథరావు, విజయ చిత్ర సంపాదకులు జి. విజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలుపుతూ ఇందిర వినూత్న కృషిని, గాత్ర ప్రతిభను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో సినీ నటుడు రమాకాంత్ (సముద్రుడు ఫేమ్), అరూహి కల్చరల్ సొసైటీ కార్యదర్శి డా. చందోలు ప్రసన్న, ఎస్.వి.యస్.జె ఇన్ఫ్రా సీఈఓ నాగమళ్ళ వెంకటేశ్ గుప్త, డా. ఎమ్. లక్ష్మణాచార్యులు, ప్రముఖ డబ్బింగ్ ఆర్టిస్టులు/ఆర్జేలు అర్పితారెడ్డి, చల్లా మహిపాల్, ఆర్.జే. హాసిని, డా. పి. అనురాధ, వై.బీ. వెంకటేశ్వరరావు, డా. వేము వందనం, బాసంపల్లి యాదగిరి, పొన్నం రాజయ్య, రేగళ్లి వెంకటేశం, చింతపల్లి సదాలక్ష్మి రెడ్డి తదితరులకు ప్రతిభా పురస్కారాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో గాయకులు భైరి శ్రీనివాస్, రవికిరణ్, ఉపేందర్ నాని, మైలవరపు శ్రీనివాస్, గాయని జరా ఫర్హీన్ తదితరులు పాల్గొన్నారు.